
అభ్యుదయం

The Pride of Telugu national daily

RNI: TEL TEL /2019/12836



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో
నియోజక వర్గాల వారిగా
విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263
ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ శనివారం 21-11- 2026 సంపుటి : 6 సంచిక : 273 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00

పోలీసుల కళ్ల ముందే
నాపై హత్యాయత్నం


2లో

-రాళ్లు, పెట్రోల్ బాంబులతో టీడీపీ మూకల దాడి
-బీటెక్ రవి నేతృత్వంలో బరితెగింపు.. ఇక ఎన్నికల కమిషన్ ఎందుకు?
-ఎంపీ అవినాష్‌రెడ్డి ఫైర్

త్వరలో ఏపీ రేర్ ఎర్త్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు

- ఒడిశా, జార్ఖండ్ బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొంటున్న ఏపీఎండీసీ
- గనుల శాఖపై అధికారులతో సీఎం చంద్రబాబు
- ఏపీఎండీసీ ఐపీవోకు వెళ్లేందుకు ముఖ్యమంత్రి ఆమోదం

2లో




2లో

కూకట్‌పల్లి హుడా ట్రక్ పార్క్ భూముల వేలం నిలిపివేయాలి

- ప్రభుత్వం స్పందించకపోతే నవంబర్ 22, 23 తేదీల్లో నిరాహార దీక్షలు.. 25న
- హెచ్ఎండీఏ కార్యాలయం ముట్టడి.. 27న వేలంపాట అడ్డుకుంటాం
- సీపీఎం రౌండ్ టేబుల్ సమావేశంలో వామపక్షాలు, బీఆర్ఎస్ నేతల ఏకగ్రీవ తీర్మానం

ఏఐ అంతర్జాతీయ కేంద్రంగా హైదరాబాద్


2లో

- ఐరాస వేదికపై తెలంగాణ అభివృద్ధి ప్రణాళికలను వివరించిన మంత్రి శ్రీధర్‌బాబు
- గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దడమే లక్ష్యం
- అంతర్జాతీయ పెట్టుబడిదారులకు 'రైజింగ్ తెలంగాణ'లో భాగస్వామ్యం కావాలని ఆహ్వానం
- ఐటీ, ఏఐ, లైఫ్ సైన్సెస్ రంగాల్లో అపార అవకాశాలు
- వైద్యం, విద్య, పర్యావరణ రంగాల్లో ఏఐతో సమూల మార్పులు
- ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో ఇన్నోవేషన్ ఎకో సిస్టమ్
- పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ
- యువత ఆలోచనలను ప్రపంచస్థాయి ఆవిష్కరణలుగా తీర్చిదిద్దుతాం

ఏఐ దుర్వినియోగానికి చెక్..
ప్రత్యేక చట్టం తీసుకురానున్న కేంద్రం

డీప్‌ఫేక్, మార్ఫింగ్, వాయిస్ క్లోనింగ్‌పై కఠిన చర్యలు

అమిత్ షాకు చిరంజీవి లేఖ.. వ్యక్తిగతంగా అందజేసిన కిషన్ రెడ్డి



- ఏఐ సాంకేతికత దుర్వినియోగానికి అడ్డుకట్ట వేసేందుకు కేంద్రం కీలక నిర్ణయం
- డీప్‌ఫేక్, మార్ఫింగ్, వాయిస్ క్లోనింగ్‌పై ప్రత్యేక చట్టం
- వ్యక్తుల గోప్యత, గౌరవ ప్రతిష్టలకు చట్టపరమైన రక్షణ
- అమిత్ షాకు చిరంజీవి రాసిన లేఖను అందజేసిన కిషన్ రెడ్డి
- ఏఐ దుర్వినియోగంతో సినీ కళాకారుల ప్రతిష్టకు భంగం కలుగుతోందని ఆవేదన
- అనుమతి లేకుండా ముఖాలు, గొంతులు వినియోగించకుండా కఠిన నిబంధనలు
- డిజిటల్ రూపంలో వ్యక్తుల గుర్తింపును సృష్టించాలంటే ముందస్తు సమ్మతి తప్పనిసరి
- డీప్‌ఫేక్ సృష్టి, ప్రచారంపై సివిల్, క్రిమినల్ చర్యలకు సూచన
- అభ్యంతరకర కంటెంట్‌పై ఫిర్యాదులు, తక్షణ తొలగింపునకు ప్రత్యేక వ్యవస్థ
- ఏఐ దుర్వినియోగానికి సహకరించే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపైనా చర్యలు
- కళాకారుల మేధోసంపత్తి, ప్రదర్శన, ఆర్థిక హక్కులకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి

మిగతా 2లో

న్యూఢిల్లీ, అభ్యుదయం

కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికత దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకురానుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి వెల్లడించారు. డీప్‌ఫేక్, మార్ఫింగ్, వాయిస్ క్లోనింగ్ ద్వారా వ్యక్తుల వ్యక్తిగత గోప్యత, గౌరవ ప్రతిష్టలకు భంగం కలిగించే చర్యలపై కఠినంగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని స్పష్టం చేశారు. ఇటీవల కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటన సందర్భంగా ప్రముఖ సినీనటుడు చిరంజీవి ఏఐ దుర్వినియోగం వల్ల సినీ కళాకారులు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న



రొమ్ము పరీక్షల్లో సరికొత్త సాంకేతిక విప్లవం

- సెన్సార్ల ఆధారిత పరికరంతో కణుతుల గుర్తింపు
- బీపీసీఎల్ ద్వారా రాష్ట్రానికి రూ.56 కోట్ల విలువైన 750 ఐబ్రెస్ట్ పరికరాలు
- త్వరలో నిర్వహించే ఎన్‌సీడీ సర్వేలో వినియోగం
- దేశంలోనే తొలిసారిగా లక్షలాది మంది మహిళలకు పరీక్షలు
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

2 లో

తెలంగాణలో కాంగ్రెస్‌కు
బీఆర్ఎస్సే ప్రధాన ప్రత్యర్థి

రాష్ట్ర రాజకీయాల్లో బీజేపీకి చోటు లేదంటూ రేవంత్ వ్యాఖ్యలు
కాంగ్రెస్--బీఆర్ఎస్ మధ్యే అసలైన రాజకీయ పోటీ
బీజేపీ ప్రేక్షక పాత్రకే పరిమితమవుతుందని ఎద్దేవా
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ గల్లంతుపై ప్రస్తావన
మోదీ, అమిత్ షాలు హైదరాబాద్ నుంచి పోటీ చేయాలని సవాల్
మూడేండ్ల పాలనకు తనకు తానే 6.5 మార్కులు




హైదరాబాద్,అభ్యుదయం

: రాష్ట్ర రాజకీయాల్లో బీఆర్ఎస్సే తమకు ప్రధాన ప్రత్యర్థి అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఆ పార్టీని తానే బతికిస్తున్నానంటూ గొప్పలకు పోయిన ముఖ్యమంత్రి.. బీజేపీకి రాజకీయంగా పెద్దగా ఉనికి లేదని వ్యాఖ్యానించారు. ఇక తన మూడేండ్ల పాలనకు పదికి 6.5 మార్కులు వేసుకున్న ఆయన.. ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాల్సి ఉన్నదని చెప్పుకొచ్చారు. మిగిలిన రెండేండ్లలో పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తామని. అదానీ పెట్టుబడుల అంశాన్ని సమర్థించుకోవ డంతోపాటు ప్రధాని మోదీ పాలన, కేంద్ర దర్యాప్తు సంస్థల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ఏబీపీ నెట్‌వర్ హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన

మిగతా 2లో

- మిగిలిన రెండేండ్లలో పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తామని వెల్లడి
- తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యంగా ప్రభుత్వ ప్రణాళికలు
- అదానీ పెట్టుబడులను సమర్థించుకున్న సీఎం
- రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని పెట్టుబడులపై స్పష్టీకరణ

ఏపీలో చిన్న అణు రియాక్టర్లతో విద్యుత్


2లో

-థర్మల్‌కు ప్రత్యామ్నాయంగా ఎస్ఎమ్ఆర్ అణు విద్యుత్
-ఏపీ ప్రభుత్వ అధికారిక ఆమోదం, జీవో విడుదల
-కాలం చెల్లిన థర్మల్ ప్లాంట్లలో ఏర్పాటుకు పరిశీలన

ఏపీ నుంచి అరుణాచలానికి కార్తిగై దీపం ప్రత్యేక ఎక్స్‌ప్రెస్

2లో

-నవంబరు 22న విశాఖలో, నవంబరు 23న తిరువణ్ణామలైలో బయలుదేరనున్న ప్రత్యేక రైలు



ఏఐ దుర్వినియోగానికి చెక్.. ప్రత్యేక చట్టం తీసుకురానున్న కేంద్రం

సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో డీప్‌ఫేక్, మార్ఫింగ్, వాయిస్ క్లోనింగ్ వంటి చర్యలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తూ అమిత్ షాకు చిరంజీవి లేఖ రాశారు. ఈ లేఖను కిషన్ రెడ్డి శుక్రవారం కేంద్ర హోంమంత్రికి వ్యక్తిగతంగా అందజేశారు.
కళాకారులు దశాబ్దాల పాటు కష్టపడి సంపాదించుకున్న పేరు, ప్రతిష్టలను కొందరు ఏఐ సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ దెబ్బతీస్తున్నారని చిరంజీవి తన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. వారి అనుమతి లేకుండా ముఖాలు, గొంతులు, చిత్రాలు, సృజనాత్మక ప్రదర్శనలను డిజిటల్ రూపంలో పునఃసృష్టించడం వల్ల వ్యక్తిగతంగా, వృత్తిపరంగా, ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. మానసికంగా కుంగిపోవడంతో పాటు చేయని తప్పులకు సమాజంలో విశ్వసనీయత కోల్పోయే ప్రమాదం ఉందని వివరించారు.
వ్యక్తుల ముఖాలు, గొంతులు, చిత్రాలు, రూపాలను వారి అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాలకు లేదా దురుద్దేశాలతో వినియోగించకుండా చట్టపరమైన రక్షణ కల్పించాలని కోరారు. వ్యక్తుల గుర్తింపు, గొంతు, ప్రదర్శనలను డిజిటల్ రూపంలో సృష్టించడం లేదా మార్పులు చేయడానికి ముందు వారి ముందస్తు సమాచారం, సమ్మతి తప్పనిసరి చేయాలని సూచించారు. దురుద్దేశపూర్వకంగా డీప్‌ఫేక్ కంటెంట్‌ను సృష్టించడం, ప్రచారం చేయడం, ఇతరుల్లా నటించడం, పరువునష్టం కలిగించేలా కంటెంట్‌ను వినియోగించడం వంటి చర్యలకు అడ్డుకట్ట వేసేందుకు సమర్థవంతమైన సివిల్, క్రిమినల్ చట్టాలను అమలు చేయాలని కోరారు. నేరాల తీవ్రతకు అనుగుణంగా శిక్షలు విధించాలని పేర్కొన్నారు.

ఏఐ ద్వారా చట్టవిరుద్ధంగా సృష్టించిన కంటెంట్‌పై ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక వ్యవస్థలను బలోపేతం చేయాలని, అలాంటి కంటెంట్‌ను తక్షణమే తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఇతరుల్లా నటించడం, లైంగిక వేధింపులు, వ్యక్తుల ప్రతిష్టకు భంగం కలిగించే కంటెంట్ విషయంలో వేగంగా స్పందించే విధానం ఉండాలని కోరారు.

సినీ, టెలివిజన్ కళాకారులు, సాంకేతిక నిపుణులు, క్రియేటివ్ ప్రొఫెషనల్స్‌కు సంబంధించిన మేధోసంపత్తి హక్కులు, ప్రదర్శనలు, ఆర్థికపరమైన హక్కులకు రక్షణ కల్పించాలని చిరంజీవి విజ్ఞప్తి చేశారు. డీప్‌ఫేక్ దుర్వినియోగంపై వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు.

అనుమతి లేని, హానికరమైన కంటెంట్‌ను సృష్టించే వారితో పాటు, అలాంటి కార్యకలాపాలకు పరోక్షంగా సహకరించే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు, సర్వీస్ ప్రొవైడర్లు, ఏఐ టూల్స్ నిర్వాహకులపైనా చర్యలు తీసుకోవాలని సూచించారు. తగిన నియంత్రణలు పాటించకుండా దుర్వినియోగానికి అవకాశం కల్పించే సంస్థలపై జరిమానాలు, శిక్షలు విధించేలా నిబంధనలు రూపొందించాలని పేర్కొన్నారు.
సమర్థవంతమైన ఏఐ నియంత్రణ విధాన రూపకల్పనలో ఫిల్మ్ ఛాంబర్లు, టెలివిజన్ సంస్థలు, నటీనటుల సంఘాలు, నిర్మాతలు, సాంకేతిక నిపుణులు, న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరపాలని కోరారు. ప్రపంచ దేశాల్లో అమలవుతున్న ఉత్తమ విధానాలను అధ్యయనం చేసి, ముఖ్యంగా యూకే క్రైమ్ అండ్ పోలీసింగ్ యాక్ట్-2026లోని నిబంధనలను పరిశీలించి భారతదేశ పరిస్థితులకు అనుగుణంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. చిరంజీవి చేసిన సూచనలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సానుకూలంగా స్పందించారని కిషన్ రెడ్డి తెలిపారు. సాంకేతిక అభివృద్ధికి అనుగుణంగా వ్యక్తుల హక్కులు, వ్యక్తిగత గోప్యత, గౌరవానికి భంగం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

ఏఐ, పరిశోధనలకు అంతర్జాతీయ కేంద్రంగా హైదరాబాద్

హైదరాబాద్/న్యూయార్క్: కృత్రిమ మేధ పరిశోధనా రంగాలకు హైదరాబాద్‌ను అంతర్జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి వేదికగా జరిగిన 'గ్లోబల్ ఇంపాక్ట్ సమ్మిట్'లో ఆయన ప్రసంగిస్తూ, తెలంగాణను గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా మార్చడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అంతర్జాతీయ పెట్టుబడిదారులు తెలంగాణలో పెట్టుబడులు పెట్టి 'రైజింగ్ తెలంగాణ'లో భాగస్వాములు కావాలని ఆయన ఆహ్వానం పలికారు.ఐటీ, ఏఐ, లైఫ్ సైన్సెస్ రంగాల్లో తెలంగాణకు అపారమైన అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. పెట్టుబడులకు తెలంగాణ దేశంలోనే అత్యంత అనుకూలమైన రాష్ట్రమని, అంతర్జాతీయ భాగస్వామ్యాలకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు.
కీలక రంగాల్లో ఏఐతో సమూల మార్పులు: కృత్రిమ మేధ వినియోగంతో వైద్యం, విద్య, పర్యావరణ రంగాల్లో సమూల మార్పులు తీసుకువస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ఇన్నోవేషన్ ఎకో సిస్టమ్, యువతకు నైపుణ్య శిక్షణ: ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల సమన్వయంతో రాష్ట్రంలో పటిష్టమైన 'ఇన్నోవేషన్ ఎకో సిస్టమ్' (ఆవిష్కరణల వ్యవస్థ) నిర్మిస్తున్నామని చెప్పారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తూ, వారి వినూత్న ఆలోచనలను ప్రపంచస్థాయి ఆవిష్కరణలుగా మలుస్తామని మంత్రి శ్రీధర్‌బాబు భరోసా ఇచ్చారు.

ఏపీలో చిన్న అణు రియాక్టర్లతో విద్యుత్

అమరావతి, థర్మల్ విద్యుత్‌కు ప్రత్యామ్నాయంగా అత్యాధునిక అణు విద్యుత్ ఉత్పత్తి వైపు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ (ఎస్ఆర్ఎం) సాంకేతికత ఆధారంగా రాష్ట్రంలో అణు విద్యుత్ కేంద్రాల ఏర్పాటు అవకాశాలను పరిశీలించేందుకు ప్రభుత్వం శుక్రవారం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ప్రభుత్వ ఉత్తర్వులను (జీవో) జారీ చేశారు.

కాలం చెల్లి పదవీ విరమణకు చేరువైన థర్మల్ విద్యుత్ కేంద్రాల స్థానాల్లో లేదా రాష్ట్రంలోని ఇతర అనువైన ప్రాంతాల్లో ఈ సాంకేతికత స్థిరపడిన తర్వాత ఎస్ఎమ్ఆర్ ఆధారిత అణు విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని రాష్ట్రం యోచిస్తోంది. ఏపీజెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్ చేసిన ప్రతిపాదనను సమగ్రంగా పరిశీలించిన తర్వాత ప్రభుత్వం ఈ మేరకు అనుమతులు మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టుల్లో ప్రభుత్వ భాగస్వామ్యంతో పాటు ప్రైవేట్ రంగాన్ని కూడా భాగస్వామ్యం చేసేందుకు పచ్చజెండా ఊపారు.
కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు నిరంతర విద్యుత్ అవసరాలను తీర్చేందుకు ఈ సరికొత్త న్యూక్లియర్ టెక్నాలజీ భవిష్యత్తులో అత్యంత కీలక పాత్ర పోషించనుంది. తక్కువ విస్తీర్ణంలో, సురక్షితమైన ఆధునిక ప్రమాణాలతో విద్యుత్ ఉత్పత్తిని అందించే ఈ ఎస్ఎమ్ఆర్ విధానాన్ని అమల్లోకి తేవడం ద్వారా రాష్ట్ర ఇంధన భద్రతను పటిష్టం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

తెలంగాణలో కాంగ్రెస్‌కు బీఆర్ఎస్సే ప్రధాన ప్రత్యర్థి

నాలుగో ఎడిషన్ 'సదరన్ రైజింగ్ సమ్మిట్-2026'లో 'లాస్ట్ మైల్ గవర్నెన్స్, మేకింగ్ తెలంగాణ ఫ్యూచర్ రెడీ' అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.బీఆర్ఎస్ మాకు ప్రత్యర్థి రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రధాన ప్రత్యర్థి బీఆర్ఎస్ మాత్రమేనని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకొని రాజకీయంగా బలపడేందుకు బీఆర్ఎస్ ప్రయత్నించిందని, అదే తరహాలో తాను వ్యవహరించి ఉంటే బీఆర్ఎస్‌ను పూర్తిగా తుడిచిపెట్టేవాడినని వ్యాఖ్యానించారు. ఆ పార్టీని తానే బతికిస్తున్నానంటూ గొప్పలకు పోయారు.
బీజేపీది ప్రేక్షక పాత్రే
తెలంగాణలో బీజేపీ రాజకీయ బలంపై రేవంత్‌రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాష్ట్రంలో బీజేపీకి రాజకీయంగా ఎదిగే అవకాశాలు లేవని, కాంగ్రెస్ , బీఆర్ఎస్ మధ్యే ప్రధాన పోటీ ఉంటుందని చెప్పారు. తెలంగాణలో బీజేపీ ఓట్ల రాజకీయాలు చేయడానికి కూడా అవకాశాలు లేవన్నట్టు వ్యాఖ్యానించారు. 'ఇకడ కేసీఆర్ వర్సెస్ రేవంత్‌రెడ్డి. బీజేపీ ప్రేక్షక పాత్ర పోషిస్తూ బయట కూర్చొని చప్పట్లు కొట్టాల్సిందే' అనే అర్థంలో మాట్లాడారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ కోల్పోయిన విషయాన్ని రేవంత్ ప్రస్తావించారు. తెలంగాణలో బీజేపీకి బలం ఉన్నదని చెప్పుకొంటున్న నాయకులు తమ రాజకీయ ప్రభావాన్ని నిరూపించుకోవాలని రేవంత్ సవాల్ విసిరారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయాలని కూడా రేవంత్ సవాల్ చేశారు.

త్వరలో ఏపీ రేర్ ఎర్త్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు

అమరావతి, ఎన్ఎండీసీ తరహాలో ఏపీఎండీసీని అత్యున్నత స్థాయి మైనింగ్ సంస్థగా తీర్చిదిద్దేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఇందుకోసం అవసరమైతే ప్రైవేట్ ఏజెన్సీల సాయం కూడా తీసుకోవాలని స్పష్టం చేశారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో గనుల శాఖపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో కొత్త ఖనిజ నిక్షేపాల గుర్తింపు, సమర్థ వినియోగం, ఆదాయార్జన అవకాశాలు తదితర అంశాలపై చర్చించారు. అలాగే రాష్ట్రంలో ఖనిజ వనరుల విలువ పెంచేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని, మన వనరులు...మన రాష్ట్రంలోనే వినియోగంలోకి తెచ్చేలా ప్రయత్నించాలని సీఎం అన్నారు. ఖనిజ వనరులను కేవలం ఆదాయార్జనగా చూడకుండా భవిష్యత్ ఆస్తిగా మార్చడమే లక్ష్యం కావాలన్నారు.
రాష్ట్రంలో 209 క్లస్టర్లుగా ఖనిజ నిక్షేపాలు:
రాష్ట్రంలో 74,860 చ.కి.మీ. పరిధిలో మొత్తం 582 మినరల్ పొటెన్షియల్ ఏరియాలు గుర్తించి, 209 క్లస్టర్లుగా విభజించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా వచ్చే ఏడాది డిసెంబర్ లక్ష్యంగా ఏపీఎండీసీని స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ చేసేలా ఐపీఓ కార్యాచరణ ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి అంగీకరించారు. ఏపీఎండీసీ ఈక్విటీ విలువ ఆధారంగా ఐపీవోకు వెళ్లేలా సీఎం నిర్దేశించారు. ఖనిజ నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఏపీ రేర్ ఎర్త్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఆర్ఈడీసీ) ఏర్పాటుకు సీఎం ఆమోదం తెలిపారు. రేర్ ఎర్త్ మినరల్స్ అన్వేషణ, వాటికి విలువ పెంచడమే లక్ష్యం కావాలన్నారు. వచ్చే ఐదేళ్లలో ఖనిజ అన్వేషణ, వేలం ప్రక్రియ వేగవంతం చేసేలా ప్రణాళికలు అమలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న 6,500 క్వారీ లీజు దరఖాస్తులు, 223 రెన్యువల్స్ పరిష్కారానికి గడువు పొడిగింపు ప్రతిపాదనలపై సమీక్షలో చర్చించారు. పెండింగ్ దరఖాస్తులు, రెన్యువల్స్ పరిష్కారంతో ప్రభుత్వానికి సుమారు రూ.400 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

ఏపీ జడ్పీ ఎన్నికల్లో కూటమి ప్రభంజనం

కాంగ్రెస్ పార్టీ కేవలం అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్‌కే పరిమితమైంది. అల్లూరి జడ్పీ ఛైర్‌పర్సన్‌గా వైసీపీ అభ్యర్థి వంతల శాంతి ఎన్నికయ్యారు.జిల్లాల వారీగా ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్ల ఎంపిక ప్రక్రియ విజయవంతంగా ముగియడంతో పాటు, ఎన్నికైన వారి పేర్లు, వారు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీల అధికారిక జాబితాను రాష్ట్ర ఎన్నికల కమిషన్ వెల్లడించింది.
దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన జిల్లా పరిషత్ పాలకవర్గాల ఎన్నికల ఘట్టం అధికారికంగా పూర్తయింది.

ఏపీ నుంచి అరుణాచలానికి కార్తిగై దీపం ప్రత్యేక ఎక్స్‌ప్రెస్

విశాఖపట్నం,కార్తిగై దీపం మహోత్సవాల వేళ అరుణాచలం వెళ్లే యాత్రికులకు రైల్వే శాఖ ఊరటనిచ్చింది. తమిళనాడులోని తిరువణ్ణామలైలో జరిగే ఈ దీపోత్సవానికి ఆంధ్రప్రదేశ్ నుంచి భారీగా తరలివెళ్లే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లను పట్టాలెక్కిస్తోంది. విశాఖపట్నం నుంచి తిరువణ్ణామలై మార్గంతో పాటు తిరుపతి-విశాఖ మధ్య కూడా ప్రత్యేక సర్వీసులను నడపనున్నట్లు అధికారులు వెల్లడించారు.విశాఖపట్నం-తిరువణ్ణామలై స్పెషల్ ట్రైన్ (నంబర్ 08579) నవంబరు 22న ఆదివారం రాత్రి 11.50 గంటలకు విశాఖలో బయలుదేరి, మరుసటి రోజు సాయంత్రం 5.50 గంటలకు తిరువణ్ణామలై చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (నంబర్ 08580) నవంబరు 23న సోమవారం రాత్రి 9 గంటలకు తిరువణ్ణామలైలో బయల్దేరి, నవంబరు 24 మధ్యాహ్నం 2 గంటలకు విశాఖ చేరుకుంటుంది. ఈ సర్వీసుకు దువ్వాడ, అనకాపల్లి, సామర్లకోట, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి స్టేషన్లలో హాల్ట్‌లు కల్పించారు.
మరోవైపు తిరుపతి-విశాఖపట్నం మధ్య కూడా ప్రత్యేక రైళ్లను ప్రకటించారు. తిరుపతి-విశాఖ స్పెషల్ (నంబర్ 07423) నవంబరు 21న శనివారం రాత్రి 9.50 గంటలకు బయలుదేరి, ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు విశాఖ చేరుకుంటుంది. ఇది రేణిగుంట, శ్రీకాళహస్తి, నెల్లూరు, విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్, రాజమండ్రి, అన్నవరం మీదుగా ప్రయాణిస్తుంది.
ఇక తిరుగు ప్రయాణంలో విశాఖ-తిరుపతి రైలు (నంబర్ 07424) నవంబరు 24 రాత్రి 11 గంటలకు విశాఖలో బయలుదేరి, మరుసటి రోజు మధ్యాహ్నం 12.30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. ఈ రైలుకు న్యూ గుంటూరు, తాడేపల్లిగూడెం, ఏలూరు మార్గాల్లో స్టాప్‌లు ఇచ్చారు. ఈ రైళ్లలో 4 జనరల్, 8 స్లీపర్, 6 థర్డ్ ఏసీ, 2 సెకండ్ ఏసీ కోచ్‌లు అందుబాటులో ఉంటాయి. అయితే తిరుపతి-విశాఖ మధ్య తిరిగే ప్రత్యేక రైళ్లలో సాధారణ ఛార్జీల కంటే 1.3 రెట్లు అధికంగా ఉంటాయని అధికారులు స్పష్టం చేశారు.

కూకట్‌పల్లి హుడా ట్రక్ పార్క్ భూముల వేలం నిలిపివేయాలి


హైదరాబాద్, నవంబర్ 20(ప్రజా యుద్ధ నౌక):కూకట్‌పల్లి హుడా ట్రక్ పార్క్ భూముల వేలాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలని సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. ప్రభుత్వం స్పందించకపోతే నవంబర్ 22, 23 తేదీల్లో నిరాహార దీక్షలు చేపట్టడంతో పాటు, 25న హెచ్ఎండీఏ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, అయినా ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే నవంబర్ 27న జరిగే భూముల వేలంపాటను అడ్డుకుంటామని వివిధ రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా తీర్మానించాయి.సీపీఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి జిల్లా కార్యదర్శి పి. సత్యం అధ్యక్షత వహించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత, మాజీ మంత్రి టీ. హరీష్ రావు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గోవర్ధన్, సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సదానందం తదితరులు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ.. కూకట్‌పల్లి హుడా ట్రక్ పార్క్‌కు చెందిన 3.15 ఎకరాల భూముల వేలాన్ని ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. 1980-81లో నాటి ప్రభుత్వం రైతుల నుంచి భూసేకరణ చేసి మొత్తం 33 ఎకరాలతో ట్రక్ పార్క్‌ను ఏర్పాటు చేసిందని, మూసాపేట, కూకట్‌పల్లి రైతులు ప్రజా ప్రయోజనాల కోసం ఈ భూములను త్యాగం చేశారని తెలిపారు. ప్రజా అవసరాల కోసం సేకరించిన భూములను ప్రభుత్వం వేలం వేసే హక్కు లేదని, వాటిని ప్రజా ప్రయోజనాలకు వినియోగించని పక్షంలో తిరిగి రైతులకే అప్పగించాలని డిమాండ్ చేశారు. ఎకరానికి రూ.99 కోట్ల కనీస ధర నిర్ణయించి వేలం వేయడం వెనుక రియల్ ఎస్టేట్ ప్రయోజనాలు దాగి ఉన్నాయని ఆరోపించారు.

పోలీసుల కళ్ల ముందే నాపై హత్యాయత్నం

పులివెందుల, సింహాద్రిపురం మండలం అంకాలమ్మగూడూరు వద్ద వైయస్ఆర్‌సీపీ మద్దతిచ్చిన అభ్యర్థుల నామినేషన్లకు వెళ్తుండగా పోలీసుల సమక్షంలోనే టీడీపీ గూండాలు తనపై హత్యాయత్నానికి పాల్పడ్డారని కడప ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డి వెల్లడించారు. హైకోర్టు ఆదేశాల మేరకు అభ్యర్థులతో కలిసి నామినేషన్లు వేయించేందుకు వెళ్తున్నట్లు పోలీసులకు ముందుగానే సమాచారం ఇచ్చామని, అయినప్పటికీ తన కాన్వాయ్‌ను అడ్డుకుని రాళ్లు, పెట్రోల్ బాంబులతో దాడి చేశారని చెప్పారు. పోలీసుల సమక్షంలోనే వాహనాలను అడ్డుకుని దాడికి పాల్పడిన ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసిన అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడిన అవినాష్‌రెడ్డి, కూటమి నేతల తీరుతో పాటు పోలీసుల వ్యవహారశైలి, ఎన్నికల నిర్వహణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నామినేషన్లు వేయడానికి వెళ్తున్న వైయస్ఆర్‌సీపీ మద్దతిచ్చిన అభ్యర్థులపై దాడులు చేస్తూ, తిరిగి వారిపైనే కేసులు పెడుతున్న పరిస్థితుల్లో శాంతిభద్రతలు, ప్రజాస్వామ్యం ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు.
మూడు రోజులుగా వైయస్ఆర్‌సీపీ మద్దతిచ్చిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు ప్రాణాలను పణంగా పెట్టి నామినేషన్లు వేయాల్సిన పరిస్థితి పులివెందుల నియోజకవర్గంలో ఉంది. ఈ విషయాన్ని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లి స్పష్టమైన ఆదేశాలు తెచ్చుకున్నాం. బలపనూరు, చెన్నారిపల్లి, వై.కొత్తపల్లి, హిమకుంట్ల తదితర గ్రామాల అభ్యర్థులతో నామినేషన్లు వేయించాలని ఎస్పీకి హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయినా పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదు. ఈరోజు నేను కేవలం ఐదు వాహనాల్లో సింహాద్రిపురం, బలపనూరు క్లస్టర్లకు చెందిన తొమ్మిది పంచాయతీల సర్పంచ్ అభ్యర్థులను తీసుకుని పోలీస్ స్టేషన్‌కు వెళ్తున్నాను. అంకాలమ్మగూడూరు వద్ద బీటెక్ రవి, జోగిరెడ్డి, ప్రభాకర్ తదితరులు వందల మంది మూకలతో మా వాహనాలను అడ్డుకున్నారు. అక్కడ దాదాపు 50 నుంచి 70 మంది పోలీసులు ఉన్నారు. వారి కళ్ల ముందే నా కారుపై, నా కాన్వాయ్‌పై, మా ఐదు వాహనాలపై, అభ్యర్థులపై రాళ్లు వేశారు. పెట్రోల్ బాంబులు వేశారు. మా కార్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇది పోలీసుల సమక్షంలోనే జరిగిన దాడి.
నేను గలాటాకు వెళ్లలేదు. నామినేషన్లు వేయించేందుకే అభ్యర్థులను తీసుకుని పోలీస్ స్టేషన్‌కు వెళ్తున్నాను. సింహాద్రిపురం ఎస్ఐకి ముందుగానే మెసేజ్ పెట్టాను. సీఐకి సమాచారం ఇచ్చాను. హైకోర్టు ఆర్డర్లు కూడా పంపించాను. నిన్నటి నుంచి ఎస్పీ తో పదులసార్లు మాట్లాడి ఆదేశాలను అమలు చేయాలని కోరాను. నిన్న సాయంత్రం మా అభ్యర్థులను తీసుకెళ్లి నామినేషన్ పత్రాలు చించి వెనక్కి పంపించారు. ఈ రోజు కూడా అదే పరిస్థితి రాకూడదని నేనే స్వయంగా అభ్యర్థులను తీసుకుని పోలీస్ స్టేషన్‌కు వెళ్తుంటే మా మీద, మా కార్ల మీద రాళ్లు, పెట్రోల్ బాంబులతో దాడి చేశారు. అసలు పోలీసుల సమక్షంలోనే దాడి జరుగుతుంటే శాంతిభద్రతలు ఉన్నాయా? ప్రజాస్వామ్యం ఉందా? నామినేషన్లు వేయడానికి వెళ్తున్న మా అభ్యర్థులను అడ్డుకోవడం, దాడులు చేయడం, మళ్లీ వారిపైనే కేసులు పెట్టడం ఏం పోలీసింగ్? ఏం ప్రభుత్వం అని ప్రశ్నించారు.
డీఎస్పీ మురళీ నాయక్ 70 వాహనాలతో వెళ్లామని చెబుతున్నారు. అది పూర్తిగా అవాస్తవం. నేను కేవలం ఐదు వాహనాల్లోనే వెళ్లాను. పోలీసులకు ముందుగానే సమాచారం ఇచ్చి, హైకోర్టు ఆదేశాల ప్రకారం మా అభ్యర్థులను మీకు అప్పగిస్తాం, మీరు తీసుకెళ్లి నామినేషన్లు వేయించండి అని చెప్పాను. వేల్పుల రాముపై 2025 ఆగస్టులో జరిగిన దాడి నుంచి ఇడుపులపాయ, చక్రాయపేట, తొండూరు వరకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి.

జెడ్పీ చైర్మన్ చిచ్చు..

బీజేపీలో ఎమ్మెల్యే రాజీనామా హైడ్రామా!



విజయవాడ: కడప జిల్లా పరిషత్ చైర్మన్ పదవి కేటాయింపు వ్యవహారం బీజేపీలో రాజకీయ చిచ్చు రేపుతోంది. తమ కుటుంబానికి జెడ్పీ చైర్మన్ పదవి ఇస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చినా.. చివరకు ఆ పదవిని టీడీపీకే కేటాయించడంపై బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో నారా లోకేష్ తనకు వెన్నుపోటు పొడిచారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆదినారాయణ రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారంటూ ప్రచారం సాగడంతో రాజకీయంగా ఉత్కంఠ నెలకొంది.

ఈ వ్యవహారంపై విజయవాడలోని ఓ హోటల్‌లో బస చేసిన ఆదినారాయణ రెడ్డిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కలిశారు. హోటల్ మినర్వాలో ఆయనతో భేటీ అయి బుజ్జగించే ప్రయత్నం చేశారు. ఆదినారాయణ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించడానికి ముందే మాధవ్ ఆయనతో సమావేశమయ్యారు. అంతకుముందు బీజేపీ నేత విష్ణుకుమార్ రాజు కూడా ఆదినారాయణ రెడ్డితో చర్చలు జరిపినట్లు సమాచారం. అయితే ఆయన వెళ్లిన 15 నిమిషాలకే మాధవ్ అక్కడికి చేరుకుని మరోసారి చర్చలు జరిపారు. కడప జెడ్పీ చైర్మన్ పదవిని బీజేపీకి కేటాయించకపోవడంపై ఆదినారాయణ రెడ్డి వెనక్కి తగ్గడం లేదని తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఆయన తదుపరి నిర్ణయం ఏమిటన్నది ఆసక్తికరంగా మారింది.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పేద కుటుంబాలకు అండ



రుద్రంపూర్, నవంబర్ 20 : కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. కుటుంబాలకు కష్టకాలంలో రూ.5 లక్షల ఆర్థిక భరోసా కల్పించడంలో ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ శ్రీకాంత్, శివరామ్, రాకటి ప్రభాకర్ రావు, కంప్యూటర్ ఆపరేటర్ అబ్దుల్ గౌస్, ఆర్‌పీలు శిరీష, సునీత పాల్గొన్నారు.

సారపాకలో ఇసుక అక్రమ రవాణా అడ్డుకట్టకు చర్యలు



బూర్గంపహాడ్, నవంబర్ 20 : బూర్గంపహాడ్ మండలం సారపాక గోదావరి వంతెన కింద జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఇసుక అక్రమంగా తరలించేందుకు వినియోగిస్తున్న మార్గాలను నిలువరించే క్రమంలో బూర్గంపహాడ్ ఎస్ఐ మేడా ప్రసాద్ తన సిబ్బందితో అక్కడకు చేరుకుని జేసీబీ ద్వారా అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేలా కందకాలను
తవ్వించారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసు శాఖ నిఘా ఏర్పాటు చేసిందని, నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

ఇద్దరు ఉపాధ్యాయులను కోల్పోవడం బాధాకరం

రోడ్డు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ నరసింహ

రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి.. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి





సూర్యాపేట, నవంబర్ 20 రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఉపాధ్యాయులు మృతి చెందడం అత్యంత బాధాకరమని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ విచారం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.సూర్యాపేట పట్టణ రెండో పోలీస్ స్టేషన్ పరిధిలోని బీబీగూడెం రోడ్డులో కాలువ సమీపంలో స్కూటీ, టిప్పర్ మధ్య జరిగిన ప్రమాద స్థలాన్ని శుక్రవారం జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. ఇద్దరు ఉపాధ్యాయుల ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వాహనదారులు ప్రయాణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు ముందు, వెనుక వచ్చే వాహనాల కదలికలను గమనిస్తూ జాగ్రత్తగా ప్రయాణించాలని కోరారు.ప్రతి ఒక్కరూ డిఫెన్సివ్ డ్రైవింగ్ విధానాన్ని అలవర్చుకోవాలని, ఇతర వాహనదారుల పొరపాట్లను కూడా ముందుగానే అంచనా వేసి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అతివేగం, నిర్లక్ష్యం, అజాగ్రత్త డ్రైవింగ్ వల్ల విలువైన ప్రాణాలు కోల్పోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రమాదానికి గల కారణాలను పూర్తిస్థాయిలో పరిశీలించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన నివారణ చర్యలు చేపట్టాలని పట్టణ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి తగిన పోలీసు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరి ప్రాణం విలువైనదని, కుటుంబ సభ్యులు తమ కోసం ఎదురుచూస్తుంటారని గుర్తుంచుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్నకుమార్, పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ విజయం సాధించాలి

సామాజిక వర్గాల నాయకులతో ఎమ్మెల్సీ నాగబాబు సమావేశం.. సమష్టి కృషికి పిలుపు



కాకినాడ, నవంబర్ 20 (ప్రజా యుద్ధ నౌక): విజయవాడ, ఏలూరు కార్పొరేషన్ ఎన్నికల్లో సాధించిన విజయాల స్ఫూర్తితో రాబోయే కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ విజయం సాధించాలని ఏపీ గ్రీన్ చైర్మన్, ఎమ్మెల్సీ నాగబాబు పిలుపునిచ్చారు. ఈ లక్ష్య సాధనకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయడంతో పాటు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పేర్కొన్నారు.

గురువారం కాకినాడలో వివిధ సామాజిక వర్గాలకు చెందిన ముఖ్య నాయకులు, ప్రతినిధులతో నాగబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాబోయే కార్పొరేషన్ ఎన్నికల కార్యాచరణ, అన్ని సామాజిక వర్గాల నాయకుల మధ్య సమన్వయం, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు.

విజయవాడ, ఏలూరు కార్పొరేషన్ ఎన్నికల్లో సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకుని కాకినాడలోనూ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాగబాబు సూచించారు. ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని వర్గాల నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని, క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు.

పాకిస్తాన్ మళ్లీ ఏసింది..

మన రఫేల్ కూల్చినట్టు పాత పాట పాడింది..

ఆపరేషన్ సింధూర్‌లో భారత వైమానిక దళానికి చెందిన ఎనిమిది రఫేల్ యుద్ధ విమానాలను కూల్చేశామని పంజాబ్ అసెంబ్లీ స్పీకర్ మాలిక్ అహ్మద్ ఖాన్ మరోసారి ప్రకటించారు. అయితే ఈ వాదనకు స్వతంత్ర ఆధారాలు లేకపోవడంతో పాక్ నేతల ప్రకటనలపై విమర్శలు, సెటైర్లు వ్యక్తమవుతున్నాయి. 2025 ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది మరణించడంతో, మేలో భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టి పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. యుద్ధం ముగిసినా రఫేల్ విమానాల కూల్చివేతపై పాక్ నేతల ప్రకటనలు కొనసాగుతున్నాయని విమర్శలు వస్తున్నాయి. దీఎ: ూూ.చీ.ఖబఘుతీ । 20 చీశీజ 2026 12:23 ూవీ శ్మష్ణుతీవ: పాకిస్తాన్ మళ్లీ ఏసింది.. మన రఫేల్ కూల్చినట్టు పాత పాట పాడింది.. అంతర్జాతీయ రాజకీయాల్లో.. యుద్ధ క్షేత్రంలో తుపాకుల మోత ఎప్పుడో ఆగిపోయింది. కానీ ఇస్లామాబాద్ వీధుల్లో.. పాకిస్తాన్ నేతల మైకుల ముందు మాత్రం ఆపరేషన్ సింధూర్ ఇంకా లైవ్‌లో రన్ అవుతూనే ఉంది.. యుద్ధం ముగిసినా మైకుల ముందు చేసే వీరంగం మాత్రం ఆగడం లేదు. తాజాగా పంజాబ్ ప్రావిన్స్ అసెంబ్లీ స్పీకర్ మాలిక్ అహ్మద్ ఖాన్ చేసిన ప్రకటన చూస్తుంటే.. పాక్ నేతల వద్ద ఏదో ప్రత్యేకమైన 'క్యాలిక్యులేటర్' ఉన్నట్టు అనిపించకమానదు. కడప రాజకీయాల్లో సంచలనం : జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది రాజీనామా? "ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత వైమానిక దళానికి చెందిన ఏకంగా ఎనిమిది రఫేల్ యుద్ధ విమానాలను మేము కూల్చేశాం" అంటూ మాలిక్ అహ్మద్ ఖాన్ మరోసారి పాత పాటకే కొత్త ట్యూన్ కట్టారు. భారత్ గీసిన ప్రతి రెడ్‌లైన్‌ను తాము దాటేశామని.. ప్రధాని మోదీ కోపం భారత్‌కే ఎదురుదెబ్బగా మారిందని ఆయన చెప్పుకొచ్చారు. వినడానికి ఏదో యాక్షన్ సినిమా క్లైమాక్స్ డైలాగ్‌లా బాగానే ఉంది కానీ.. ఆ ఎనిమిది రఫేల్ విమానాల శకలాలు ఎక్కడ పడ్డాయో మాత్రం భూతద్దం పెట్టి వెతికినా కనిపించడం లేదు. ూశ్రీంశీ =ఘుఎ – వారసులకు అందలం.. జడ్పీ పీఠాలపై పరిటాల శ్రీరామ్, సిరిసహస్ర, డాటర్ ఆఫ్ చింతమనేని అసలు పాక్ నేతల ప్రకటనలు గమనిస్తుంటే ఒక ఆసక్తికరమైన ట్రెండ్ కనిపిస్తోంది. సమయం గడిచేకొద్దీ కూల్చేసిన విమానాల సంఖ్య పెరుగుతూ పోతోంది. బహుశా వచ్చే ఏడాది నాటికి ఈ లెక్క డజనుకు చేరినా ఆశ్చర్యపోనక్కర్లేదు.. సోషల్ మీడియాలో నెటిజన్లు కూడా ఇదే విషయంపై సెటైర్ల వర్షం కురిపిస్తున్నారు.

మాకే తాగడానికి నీళ్లు లేవు, మికేలా ఇస్తాం..

సీఎం డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు



కావేరి జలాల వివాదంపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో కర్ణాటకముఖ్యమంత్రి డీకే శివకుమార్ తమిళనాడును ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. కర్ణాటక నుంచి 11 టీఎంసీల కావేరి జలాలను విడుదల చేసేలా కర్ణాటకను ఆదేశించాలంటూ తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన రెండు పిటిషన్లను జస్టిస్ విక్రమ్ నాథ్, అపరేష్ కుమార్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం పిటిషన్లను కొట్టివేసింది.ఈ సందర్భంగా డీకే మాట్లాడుతూ..తమ వద్ద నీళ్లు ఉంటే కచ్చితంగా తమిళనాడుకు ఇచ్చేవారమన్నారు. కానీ ప్రస్తుతం తమ రాష్ట్రంలోనే తాగడానికి కూడా సరిపడా నీళ్లు లేవని ఆయన స్పష్టం చేశారు. మా రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలు దారుణంగా పడిపోయాయని, ఈ ఏడాది కావేరి నదికి సంప్రదాయంగా సమర్పించే 'బాగిన' (పూజ) కూడా తాను చేయలేకపోయానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కావేరి, మేకెదాటు ప్రాజెక్టుపై తమిళనాడు కాంగ్రెస్ నాయకుల ఆరోపణలపై కాంగ్రెస్ హైకమాండ్‌తో మాట్లాడుతానని పేర్కొన్నారు.

అమెరికాలో టెక్ సమస్యల ఎఫెక్ట్..

సైబర్ డైరెక్టర్‌పై వేటు!

అమెరికాలో విమాన, బ్యాంకింగ్ సేవలు, నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ నెట్‌వర్క్‌లో వరుస సాంకేతిక అంతరాయాల నేపథ్యంలో వైట్‌హౌస్ నేషనల్ సైబర్ డైరెక్టర్ సీన్ కైర్న్‌క్రాస్ పదవి కోల్పోయారు. ఆయన స్థానంలో పెంటగాన్ అధికారి కిర్‌స్టన్ దేవిస్ తాత్కాలిక బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ అంతరాయాల వెనుక విదేశీ హ్యాకర్ల ప్రమేయం లేదని అధికారులు స్పష్టం చేశారు. దీఎ: ఎబజ్ఘుఎఆ ణవంఎ । 19 చీశీజ 2026 9:07 ూవీ శ్మష్ణుతీవ: అమెరికాలో టెక్ సమస్యల ఎఫెక్ట్.. సైబర్ డైరెక్టర్‌పై వేటు! అమెరికాలో గత కొన్ని రోజులుగా టెక్నాలజీ వ్యవస్థలు వరుసగా మొరాయిస్తున్నాయి. విమాన సర్వీసులు నిలిచిపోవడం, బ్యాంకింగ్ సేవల్లో ఇబ్బందులు, నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ అంతర్గత నెట్‌వర్క్‌లో అంతరాయం వంటి ఘటనలు ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాయి. ఈ పరిణామాల తర్వాత వైట్‌హౌస్ నేషనల్ సైబర్ డైరెక్టర్ సీన్ కైర్న్‌క్రాస్ తన పదవిని కోల్పోయారు. ఆయనను తొలగించేందుకు ట్రంప్ కూడా మద్దతు తెలిపినట్లు సమాచారం. కైర్న్‌క్రాస్‌కు సైబర్ భద్రత రంగంలో తగినంత అనుభవం లేదని వైట్‌హౌస్‌లోని కొందరు ఉన్నతాధికారులు భావించినట్లు నివేదికలు వెల్లడించాయి. 2025 ఆగస్టులో ఈ పదవి చేపట్టడానికి ముందు ఆయన రాజకీయ, న్యాయ రంగాల్లో పనిచేశారు. ఇప్పుడు ఆయన స్థానంలో పెంటగాన్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ కిర్‌స్టన్ దేవిస్ తాత్కాలికంగా బాధ్యతలు చేపట్టనున్నారు. టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో ఆమెకు దాదాపు 20 ఏళ్ల అనుభవం ఉంది. ూశ్రీంశీ =ఘుఎ – కడప రాజకీయాల్లో సంచలనం : జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది రాజీనామా? ఇటీవలి అంతరాయాల వెనుక విదేశీ హ్యాకర్ల ప్రమేయం లేదని అమెరికా అధికారులు చెబుతున్నారు. వేర్వేరు సాంకేతిక సమస్యల వల్లే ఈ ఘటనలు జరిగినట్లు వారి వివరణ. అయితే ఒకేసారి కీలక సేవల్లో సమస్యలు రావడంతో అమెరికా సైబర్ వ్యవస్థల సన్నద్ధతపై విమర్శలు మొదలయ్యాయి. సైబర్ దాడి జరగకపోయినా, సాంకేతిక సమస్యలను వేగంగా పరిష్కరించలేకపోతే నష్టం ఎంత ఉంటుందో ఈ ఘటనలు చూపించాయి. జనవరిలో డెమోక్రాట్లు సెనేట్‌పై పట్టు సాధించనున్న నేపథ్యంలో కొత్త సైబర్ డైరెక్టర్ నియామకం కూడా ప్రాధాన్యం సంతరించుకుంది.

సిద్ధిపేటలో పోటీకి నువ్వు సిద్ధమా..



హైదరాబాద్, నవంబర్ 20 : సిద్ధిపేటలో గెలిస్తే మంత్రి పదవి ఆఫర్ చేస్తున్న రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు గట్టి సవాల్ విసిరారు. 'వాళ్లో వీళ్లో కాదు నువ్వే వచ్చి సిద్ధిపేటల పోటీ చేయ్. నువ్వో నేనో ప్రజల ముందే తేల్చుకుందాం రా..' అని చాలెంజ్ చేశారు. అప్పుడు ప్రజలు ఎవరిని ఆదరిస్తరో, ఎవరిని చీదరిస్తరో తేలిపోతదని, తొట్టి గ్యాంగుతో తిట్టించి సమయం వృథా చేసుకోవద్దని హితవు పలికారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. సిద్ధిపేట సభలో రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు గట్టి కౌంటర్ ఇచ్చారు.సిద్ధిపేట సభకు స్థానిక ప్రజలు రారని, 26 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పార్టీ కార్యకర్తలను తరలించి కాంగ్రెస్ ప్లీనరీ పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ఎన్టీఆర్ అధికారం చేపట్టిన తర్వాత 1989లో కాంగ్రెస్ 181 సీట్లతో అధికారంలోకి వచ్చిందని, 1994 ఎన్నికల నాటికి 26కి పడిపోయిందని, 1994లో ఓడితే అధికారంలోకి రావడానికి పదేండ్లు పట్టిందని చురకలంటించారు. ఈసారి మాత్రం రేవంత్ చేతగాని పాలన, ఆకాశాన్నంటే అవినీతి, దగుల్బాజీ మాటలు కాంగ్రెస్ పార్టీ మరో 20 ఏండ్ల వరకు లేవకపోవడం ఖాయమని చెప్పారు. టీఆర్ఎస్‌లో ఉన్నపుడు రేవంత్ బుద్ధి తెలిసి నాడు జడ్పీటీసీ టికెట్ కూడా ఇవ్వలేదని, 25 ఏండ్లుగా ఒకే పార్టీ ఉంటున్న చరిత్ర తనదని, 25 ఏండ్లలో 5-6సార్లు పార్టీ మారిన చరిత్ర రేవంత్‌దని దుయ్యబట్టారు. ఊసరవెల్లి కూడా రేవంత్‌ను చూస్తే సిగుపడుతుందని ఎద్దేవా చేశారు.

నిన్ను, నీ పాలనను జనం చీదరించుకోవడం కాదు, నీ సొంత పార్టీ ఎమ్మెల్యేలే చీదరించుకుంటున్నరు. నిజాలు మాట్లాడితే పిచ్చి కుకలు అంటవా? వారు లేకుంటే నీకు సీఎం కుర్చీ ఎకడిది? మూడేండ్లలో ఎవరు పిచ్చికుకనో ప్రజలకు అర్థమైంది. అధికారం ఉంది కదా అని విర్రవీగకు రేవంత్‌రెడ్డి

-- హరీశ్‌రావు

జలద్రోహంపై చర్చకు సిద్ధమా?

ఏపీలోని కుప్పానికి కృష్ణా జలాలు తరలిపోతుంటే.. పాలమూరు రైతులు కన్నీళ్లు పెట్టుకోవాలా? తెలంగాణ నీటి హకులను కాలరాస్తూ చంద్రబాబు ఏజెంట్‌గా వ్యవహరిస్తున్న రేవంత్‌రెడ్డి, సిద్ధిపేట సభలో అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని హరీశ్ రావు ధ్వజమెత్తారు.

తెలంగాణకు జరిగిన జలద్రోహంపై అసెంబ్లీలో చర్చకు సిద్ధమా? 299:512 నీటి వాటాల విషయంలో బీఆర్ఎస్ సంతకం చేసిందని నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని, నిరూపించలేకపోతే సీఎం పదవికి రేవంత్‌రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. 'మూడేండ్ల పాలనలో అన్ని విధాలా వైఫల్యం చెంది, సమస్యల పరిషారంలో చేతులెత్తేసి, నీళ్లు ఎత్తిపోయక తెలంగాణను కరువు పాలు చేసి.. ఆంధ్రా నీటి దొంగతనానికి లోపాయికారిగా సహకరించి ఈ మొత్తం భ్రష్టత్వం నుంచి దృష్టి మళ్లించేందుకు చేసిన ముష్టి, కుష్టు, నికృష్ట ప్రయత్నమే సిద్ధిపేట సభ' అని దుయ్యబట్టారు.

రేవంత్‌కు కలలో కూడా కేసీఆర్

సీఎం రేవంత్‌రెడ్డికి కలలో కూడా కేసీఆర్ కలవరపెడుతున్నాడేమోనని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. సిద్ధిపేట సభలో 63సార్లు కేసీఆర్ పేరు, 53 సార్లు తన పేరు, 24 సార్లు కేటీఆర్ పేరు తీశారని చెప్పారు. 'నా పొడుగు, కేటీఆర్ గడ్డం గురించి వికృత వ్యాఖ్యలు చేయడం కోసం బోలెడంత ప్రజల సొమ్ము వ్యర్థం చేసి, సిద్ధిపేట దాకా రావాల్నా? ఆ డ్రైనేజీ ఉపన్యాసం కోసం అంతదూరం రావాల్నా? ప్రజల ముందు నిన్ను నగ్నంగా నిలబెడుతున్నామని, నీ చేతగానితనాన్ని బట్టబయలు చేస్తున్నామనే కదా నీకు నామీద కసి. ఆ ఫ్రస్ట్రేషన్ అంతా వెల్లగకడం కోసం నీకో బహిరంగ సభ కావాల్సి వచ్చింది' అని రేవంత్‌పై నిప్పులు చెరిగారు. బీజేపీని ప్రశ్నించే ధైర్యం లేదా? అని నిలదీశారు.

నాడు బాబు డబ్బు సంచులతో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన దొంగ. నేడు బాబు జల దోపిడిలో చేతులు కలిపిన ఇంటి దొంగ. కోవర్టు, సబ్‌వర్ట్, పర్వర్ట్ ఈ రేవంత్‌రెడ్డి. కోవర్టు అంటే.. శత్రువుతో చేతులు కలిపినోడు. సబ్‌వర్ట్ అంటే వ్యవస్థను భ్రష్టు పట్టించేవాడు. పర్వర్ట్ అంటే వికృత మనస్తత్వం ఉన్నవాడు.

-- హరీశ్‌రావు

నీ ద్రోహ బుద్ధిని బయటపెడ్తా..

తాము నిలదీసిన ప్రతిసారీ బ్యాక్‌డేట్ వేసి లేఖలు విడుదల చేయడం తప్ప మీకు చిత్తశుద్ధి లేదా? అని హరీశ్‌రావు నిలదీశారు. నాడు బనకచర్ల, ఇప్పుడు సాగర్ టన్నెల్ విషయంలో బ్యాక్‌డేట్ వేసిన లెటర్ చూపి తప్పించుకుంటున్నారని మండిపడ్డారు. కృష్ణాకు 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుప్పానికి నీళ్లు ఎలా వెళ్లాయి? పాలమూరుకు ఎందుకు రావడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు.

కాంగ్రెస్ వేధింపులకు తాళలేక ఉద్యోగానికి రాజీనామా

-ప్రత్యక్షంగా రాజకీయాల్లోకి వచ్చిన హోంగార్డు
-మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిక
- పుల్కల్ గ్రామ సర్పంచ్ భర్త కృష్ణారెడ్డి





సంగారెడ్డి నవంబర్ 21:- ప్రజాసేవతో ప్రజలకే అంకితం అవుతాం అనుకున్న వ్యక్తికి తిప్పలు తప్పలేదు పుల్కల్ గ్రామ సర్పంచ్ లావణ్య భర్త కృష్ణారెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకుల వేధింపులు ఆగలేదు సర్పంచ్ వచ్చిన నాటి నుంచి కృష్ణారెడ్డికి అడుగడుగునా అవరోధాలు తప్పలేదు పోలీస్ శాఖలో హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్న కృష్ణారెడ్డి తన ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రత్యక్ష రాజకీయ పోరుకు సిద్ధపడ్డాడు గురువారం నాడు మాజీ మంత్రి హరీష్ రావు స్వగృహంలో ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ నేతృత్వంలో తన అనుచర గణంతో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. దీనిపై మాజీ మంత్రి హరీష్ రావు స్పందిస్తూ కృష్ణారెడ్డి సేవలు పార్టీ బలోపేతానికి అవసరమని ఆయన ఆహ్వానించారు ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వంలో నీచ రాజకీయాలు నడుస్తున్నాయని సామాన్య వ్యక్తులపై వేధింపులు విపరీతంగా పెరిగిపోయాయి అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను ఏదో విధంగా భయపెడుతూ తమ అధికార దాహాన్ని తీర్చుకుంటున్నారని మండిపడ్డారు ఉద్యోగాన్ని తృణ ప్రాయంగా పక్కన పెట్టి ఆత్మ అభిమానంతో టిఆర్ఎస్ పార్టీలోకి కృష్ణారెడ్డి రావడం సంతోషదాయకమన్నారు. అనంతరం అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, నాయకుల పైశాచిక ఆనందపు వెకిలి చేష్టలను తరిమికొట్టేందుకు కృష్ణారెడ్డి లాంటి వారు ముందుకు రావడం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తుడిచిపెట్టడమేనాని అన్నారు.ఈ కార్యక్రమంలో పుల్కల్ సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి ముదిమానిక్ సర్పంచ్ పడమటి రమేష్ రాయిపాడు సర్పంచ్ లక్ష్మి రాజు మిన్ పూర్ ఉప సర్పంచ్ రమేష్ నాయకులు సుభాష్ రెడ్డి పుల్కల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాచర్ల విజయ్ కుమార్ పుల్కల్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి నాయకులు మల్లారెడ్డి లక్ష్మణ్ చారి మంగలి ప్రభాకర్ పోచారం నర్సింలు అవుసలి నాగప్ప బెస్త శ్రీనివాస్ మంగలి రాజా రామ్ పోచన్న గారి మాణిక్యం తలారి రాములు డప్పూరి మానేయ దశరథ్ లక్ష్మణ్ ప్రభాకర్ ఏసురత్నం భుజంగం సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.

నెంబర్ ప్లేట్ల ముసుగులో అక్రమాలకు చెక్

●నెంబర్ ప్లేట్లు లేకుండా, నకిలీ నెంబర్ ప్లేట్లు
● మాస్క్డ్ నెంబర్ ప్లేట్లతో తిరిగే వాహనదారులపై కొరడా
● ఎస్పీ ఆదేశాల మేరకు సంగారెడ్డి పట్టణంలో మెగా వెహికల్ చెకింగ్.. 174 వాహనాలు సీజ్
●పెండింగ్ చలాన్లు ఉన్న వాహనాలపై ప్రత్యేక దృష్టి.. యజమానులకు కౌన్సెలింగ్
●నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
● జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్





సంగారెడ్డి నవంబర్ 21:-వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా, తప్పుడు నెంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకొని లేదా నెంబర్ ప్లేట్లను కనిపించకుండా (మాస్క్డ్ నెంబర్ ప్లేట్లు) చేసి రోడ్లపై తిరిగే వాహనదారులపై సంగారెడ్డి జిల్లా పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు.
జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు సంగారెడ్డి పట్టణంలో మెగా వెహికల్ చెకింగ్ (స్పెషల్ డ్రైవ్) నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా నెంబర్ ప్లేట్లు వినియోగిస్తున్న 174 వాహనాలను గుర్తించి సీజ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వాహనాలకు నిబంధనల ప్రకారం సరైన రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్లు ఉండటం తప్పనిసరి అని, కొందరు వాహనదారులు ఉద్దేశపూర్వకంగా నెంబర్ ప్లేట్లు లేకుండా, నకిలీ నెంబర్లతో లేదా నెంబర్ ప్లేట్లు కనిపించకుండా మార్పులు చేసి వాహనాలు నడుపుతున్నారని, ఇలాంటి చర్యల వల్ల నేరాలకు పాల్పడిన వారిని గుర్తించడం, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వాహనాలను గుర్తించడం కష్టతరమవుతుందని ఎస్పీ పేర్కొన్నారు.
అలాగే, వాహనాలపై పెండింగ్ చలాన్లు ఉన్న వాటిని కూడా గుర్తించి, సంబంధిత వాహన యజమానులకు కౌన్సెలింగ్ నిర్వహించడంతో పాటు, పెండింగ్ చలాన్లను వెంటనే చెల్లించి క్లియర్ చేసుకోవాలని సూచించడం జరుగుతుందని తెలిపారు.ఈ నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ప్రత్యేక వాహన తనిఖీలను మరింత ముమ్మరం చేయనున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, స్పష్టంగా కనిపించే విధంగా సరైన నెంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవాలని, పెండింగ్ చలాన్లను సకాలంలో చెల్లించాలని సూచించారు.
నెంబర్ ప్లేట్ల విషయంలో నిబంధనలు ఉల్లంఘించే వారిని ఉపేక్షించేది లేదని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ హెచ్చరించారు.

మాదిగ ఉపకులాల ఐక్యతకు కార్తీకమాస వనభోజనాల సమ్మేళనం

- ఈ నెల 29న హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లో కార్యక్రమం
- మంత్రులు, ప్రముఖులను కలిసి ఆహ్వానించిన డాక్టర్ పిడమర్తి రవి
- మందకృష్ణ మాదిగ, ప్రభుత్వ విప్ వేముల వీరేశంకు ఆహ్వానం

హైదరాబాద్, నవంబర్ 20
మాదిగ ఉపకులాల మధ్య ఐక్యత, సామాజిక సమైక్యతను బలోపేతం చేయడంతో పాటు పరస్పర ఆత్మీయత, సోదరభావాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ నెల 29న హైదరాబాద్‌లోని పబ్లిక్ గార్డెన్స్‌లో కార్తీకమాస వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, సామాజిక ఉద్యమ నాయకులను ఆహ్వానించే కార్యక్రమాన్ని నిర్వాహకులు చేపట్టారు.ఇందులో భాగంగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి నేతృత్వంలో దళిత సంఘాల ప్రతినిధులు శుక్రవారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, తెలంగాణ ప్రభుత్వ విప్ వేముల వీరేశంలను మర్యాదపూర్వకంగా కలిశారు. నవంబర్ 29న నిర్వహించనున్న కార్తీకమాస వనభోజనాల కార్యక్రమం వివరాలను తెలియజేసి, హాజరుకా వాల్సిందిగా ఆహ్వాన పత్రాలను అందజేశారు.మాదిగ ఉపకులాల ప్రతినిధులు, వివిధ సామాజిక సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ సమ్మేళనం ద్వారా ఉపకులాల మధ్య సామాజిక ఐక్యత, పరస్పర సత్సంబంధాలు మరింత బలోపేతం కావాలని నిర్వాహకులు ఆకాంక్షిస్తున్నారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో నేషనల్ దళిత సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు బుదాల బాబురావు, దళిత బహుజన సమితి రాష్ట్ర అధ్యక్షుడు గజ్జల మల్లికార్జున్, బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బోరెల్లి సురేష్, మాదిగ జేఏసీ నాయకులు దేవరకొండ నరేష్, సుందరిలో సతీష్ తదితరులు పాల్గొన్నారు.



వరంగల్‌ను క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



హనుమకొండ, నవంబర్ 20 వరంగల్‌ను క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఎనిమిదో ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో భాగంగా డిసెంబర్ 18 నుంచి 21 వరకు హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో అథ్లెటిక్స్ పోటీలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం స్టేడియంలో చేపట్టిన అభివృద్ధి పనులను, క్రీడాకారుల కోసం కల్పిస్తున్న మౌలిక వసతులను మంత్రి పరిశీలించారు.దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు హాజరుకానున్నందున పనులను వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయడంతో పాటు క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు. అనంతరం ఇండోర్ హాలులో క్రీడాకారుల జిమ్నాస్టిక్స్ ప్రదర్శనను వీక్షించి, వారితో మాట్లాడారు.మంత్రి వెంట స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేనారెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత ఉన్నారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ ఎర్రబెల్లి వరదరాజేశ్వరరావు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, ఖేలో ఇండియా నోడల్ అధికారి పవన్, ఆర్‌అండ్‌బీ ఈఈ దేవిక చౌహన్, జిల్లా యువజన, క్రీడల అధికారి ప్రశాంత్, పలువురు అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా క్రీడలపై విస్తృత ప్రచారం చేపట్టాలి

లోగో, మస్కట్ పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్ స్నేహ శబరీష్



మహబూబాబాద్, నవంబర్ 20 – తెలంగాణలో నిర్వహించనున్న ఖేలో ఇండియా జాతీయ యువజన క్రీడలపై జిల్లావ్యాప్తంగా విస్తృత ప్రచారం చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులకు సూచించారు. 8వ విడత ఖేలో ఇండియా జాతీయ యువజన క్రీడలు--2026కు సంబంధించిన లోగో, మస్కట్ పోస్టర్లను గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఆమె ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ 11 నుంచి 22 వరకు ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు. హైదరాబాద్‌తో పాటు వరంగల్, నిజామాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్, కరీంనగర్ నగరాలు పోటీలకు వేదికలుగా ఉంటాయని వివరించారు.జిల్లాలోని యువత, క్రీడాకారులకు ఈ జాతీయ స్థాయి పోటీలపై అవగాహన కల్పించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. క్రీడా ప్రాంగణాలు, బస్టాండ్లు, ప్రధాన కూడళ్ల వద్ద లోగో, మస్కట్ కటౌట్లు, బ్యానర్లు, పోస్టర్లు ఏర్పాటు చేసి ప్రజల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని కోరారు.కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ పురుషోత్తం, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఓలేటి జ్యోతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలి

ఖేలో ఇండియా లోగో, 'నీలమణి' మస్కట్ పోస్టర్లను ఆవిష్కరించిన ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



భూపాలపల్లి, నవంబర్ 20 జిల్లా యువ క్రీడాకారులు నిరంతరం సాధన చేసి జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. తెలంగాణలో డిసెంబర్ 11 నుంచి 22 వరకు జరగనున్న 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 అధికారిక లోగో, 'నీలమణి' మస్కట్ పోస్టర్లను శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారితో కలిసి ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జాతీయ స్థాయి క్రీడలకు తెలంగాణ వేదిక కావడం గర్వకారణమన్నారు.

యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి, క్రీడాకారులు తమ నైపుణ్యాలను జాతీయ స్థాయిలో ప్రదర్శించడానికి ఖేలో ఇండియా పోటీలు దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడలతో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో పాటు జట్టుగా పనిచేసే నైపుణ్యం పెరుగుతుందని చెప్పారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా దృష్టి పెట్టాలని సూచించారు.ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు

గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. జిల్లా క్రీడాకారులు తమ ప్రదర్శనతో భూపాలపల్లికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

రాజగోపాల్ రెడ్డిపై క్రమశిక్షణ

చర్యలు తీసుకోవాలి

కాంగ్రెస్ అధిష్టానానికి గుగులోత్ రవీందర్ నాయక్ డిమాండ్



వరంగల్, నవంబర్ 20 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై కాంగ్రెస్ అధిష్టానం తక్షణమే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆదివాసీ కాంగ్రెస్ వరంగల్ జిల్లా చైర్మన్ గుగులోత్ రవీందర్ నాయక్ డిమాండ్ చేశారు. రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు పార్టీకి, ప్రభుత్వానికి నష్టం కలిగిస్తున్నాయని అన్నారు.కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడానికి వేలాది మంది కార్యకర్తలు ఏళ్ల తరబడి పోరాటాలు చేశారని, అరెస్టులను ఎదుర్కొన్నారని రవీందర్ నాయక్ గుర్తుచేశారు. కార్యకర్తల కృషిని దృష్టిలో ఉంచుకుని, పార్టీకి నష్టం కలిగించేలా వ్యవహరించే వారిపై అధిష్టానం కఠినంగా వ్యవహరించాలని కోరారు.

నిరుద్యోగం, ధరల పెరుగుదలపై డిసెంబర్ 2న సీపీఐ 'జైల్ భరో'

నవంబర్ 26న రాజ్యాంగ పరిరక్షణ దినం- కార్యక్రమాలను విజయవంతం చేయాలని తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పిలుపు

వరంగల్, నవంబర్ 20 --- పెరుగుతున్న నిరుద్యోగం, నిత్యావసర వస్తువుల ధరలకు నిరసనగా డిసెంబర్ 2న సీపీఐ ఆధ్వర్యంలో 'జైల్ భరో' చేపట్టనున్నట్లు పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు తెలిపారు. వరంగల్ నగరం శివనగర్‌లోని సీపీఐ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్‌లో శుక్రవారం చింతకింది కుమారస్వామి అధ్యక్షతన జిల్లా శాఖ కార్యదర్శుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాసరావు ఆందోళన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని శ్రీనివాసరావు విమర్శించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. 'జైల్ భరో'లో పార్టీ శ్రేణులతో పాటు కార్మికులు, నిరుద్యోగ యువత, ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు నవంబర్ 26న రాజ్యాంగ పరిరక్షణ దినం నిర్వహించాలని సూచించారు. అన్ని మండల కేంద్రాల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద రాజ్యాంగ పీఠికను సామూహికంగా పఠించాలని కోరారు. బీజేపీ అనుసరిస్తున్న విధానాలు రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. 'రాజ్యాంగాన్ని రక్షించుకుందాం -- దేశాన్ని కాపాడుకుందాం' అనే నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు.సమావేశంలో సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా, జిల్లా సహాయ



కార్యదర్శులు దండు లక్ష్మణ్, పనాస ప్రసాద్, జిల్లా నాయకులు గన్నారపు రమేష్, అక్కపల్లి రమేష్, తాళ్లపల్లి రహేలా, సంగి ఏలేందర్, గుండె భద్రి, వీరగోని శంకరయ్యతో పాటు పార్టీ శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

వారోత్సవాల సందర్భంగా హనుమకొండలో వాకథాన్

బాల్యవివాహాలు, మానవ అక్రమ రవాణా నివారణపై కళాజాతతో అవగాహన





హనుమకొండ, నవంబర్ 20 బాలల హక్కులకు భంగం కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అన్నారు. బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం పోలీస్ కమిషనరేట్ నుంచి కలెక్టరేట్ వరకు వాకథాన్ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు.

బాలల హక్కుల ఒడంబడికలో జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, పాల్గొనే హక్కు ప్రధానమైనవని కలెక్టర్ వివరించారు. 'నా రోజు, నా హక్కులు, నా భవిష్యత్' కార్యక్రమం ద్వారా పిల్లలు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునేలా తోడ్పాటు అందించాలని సూచించారు. అనంతరం పిల్లలతో కలిసి బెలూన్లు ఎగురవేసి, సంతకాల కార్యక్రమంలో పాల్గొన్నారు.

జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ పరిధిలోని జిల్లా బాలల పరిరక్షణ విభాగం మిషన్ వాత్సల్య కింద ఈ వాకథాన్‌ను నిర్వహించింది. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ, డాన్ బాస్కో నవజీవన్, షేర్ స్వచ్ఛంద సంస్థలు సహకరించాయి. జిల్లా సంక్షేమ అధికారి ఎం. విశ్వజ, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్‌స్పెక్టర్ రమేష్, బాలల న్యాయ మండలి సభ్యురాలు డాక్టర్ గోపికా రాణి, కాకతీయ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యురాలు డాక్టర్ కె. అనితా రెడ్డి జెండా ఊపి వాకథాన్‌ను ప్రారంభించారు.వాకథాన్ అనంతరం కళాజాత బృందం పాటల ద్వారా బాలల హక్కులు, బాల్యవివాహాల నిర్మూలన, మానవ అక్రమ రవాణా నివారణపై ప్రజలకు అవగాహన కల్పించింది. కార్యక్రమంలో బాల రక్షా భవన్ సమన్వయకర్త సీహెచ్ అవంతి, సిస్టర్ సహాయ, ఫాదర్ కోషి, ఎర్ర శ్రీకాంత్, బత్తుల కరుణ, ఇన్‌చార్జి జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎస్. ప్రవీణ్ కుమార్, సీడీపీవోలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలలే భారత భవిష్యత్తు

- విద్యాహక్కు, బాలల పరిరక్షణపై కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి పిలుపు

- హనుమకొండ కలెక్టరేట్‌లో బాలల హక్కుల వారోత్సవాల ముగింపు

- పీఎం కేర్స్ లబ్ధిదారుకు రూ.10 లక్షల పాస్‌బుక్ అందజేత









హనుమకొండ, నవంబర్ 20నేటి బాలలే భారత భవిష్యత్తు అని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ పరిధిలోని జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మిషన్ వాత్సల్య ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాలల హక్కుల వారోత్సవాల ముగింపు వేడుకలు నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శిశువు పుట్టకముందు నుంచే తల్లీబిడ్డల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందన్నారు. బాలలకు రాజ్యాంగం విద్యాహక్కు కల్పించిందని, ప్రతి చిన్నారీ చదువుకునేలా చూడాలన్నారు. బాలలతో బలవంతంగా పని చేయిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కష్టాలను అధిగమించి శాస్త్రవేత్తగా ఎదిగి, రాష్ట్రపతిగా దేశానికి సేవలందించిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.బాలల హక్కుల పరిరక్షణకు అందరూ కృషి చేయాలని స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి అన్నారు. బాలికలు స్వీయరక్షణ పద్ధతులు నేర్చుకోవాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య సూచించారు. నవంబర్ 14 నుంచి 20 వరకు బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన అవగాహన సదస్సులు, ఇతర కార్యక్రమాలను జిల్లా సంక్షేమ శాఖ అధికారి విశ్వజ వివరించారు.

అలరించిన చిన్నారుల ప్రదర్శనలు

బాలసదనం, కరుణాలయం, రీచ్ బాలల సంరక్షణ కేంద్రాలకు చెందిన చిన్నారులు నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. బాల్యవివాహాలకు వ్యతిరేకంగా సందేశమిచ్చే పాటకు చిన్నారులు చేసిన నృత్యం ఆకట్టుకుంది. ప్రత్యేక దత్తత విభాగంలోని శిశుగృహ చిన్నారుల ఫ్యాషన్ షోను తిలకించిన కలెక్టర్ వారిని అభినందించి బహుమతులు అందజేశారు.

పీఎం కేర్స్ లబ్ధిదారుకు పాస్‌బుక్

కొవిడ్‌తో తల్లిదండ్రులను కోల్పోయి సంరక్షకుల వద్ద ఉంటున్న హనుమకొండ నగరానికి చెందిన లబ్ధిదారుకు పీఎం కేర్స్ పథకం కింద రూ.10 లక్షలకు సంబంధించిన పాస్‌బుక్‌ను కలెక్టర్ అందజేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని భవిష్యత్తు అవసరాలకు ఉపయోగించుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ అన్నమనేని అనిల్ చందర్ రావు, సభ్యుడు డాక్టర్ పరికి సుధాకర్, బాలల న్యాయ మండలి సభ్యురాలు డాక్టర్ కె. గోపికా రాణి, కాకతీయ విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యురాలు డాక్టర్ కె. అనితా రెడ్డి, బాలరక్షా భవన్ కోఆర్డినేటర్ సీహెచ్ అవంతి, సీడీపీఓలు బి. స్వరూప, కె. స్వాతి, ఇన్‌చార్జి డీసీపీఓ ఎస్. ప్రవీణ్ కుమార్, బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు, చిన్నారులు పాల్గొన్నారు.


రేఖా నాయక్ ఇళ్లలో ఈడీ సోదాలు.

రూ.40.96 కోట్ల ధాన్యం కుంభకోణం కేసులో తనిఖీలు



రేఖా నాయక్‌కు చెందిన ఖానాపూర్ మండలం సత్తెనపల్లిలోని ఏఆర్ఎస్ ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో భారీగా ప్రభుత్వ ధాన్యం మాయమైనట్లు గతంలో పౌరసరఫరాల శాఖ అధికారులు గుర్తించారు. మూడు రబీ సీజన్లకు సంబంధించి ప్రభుత్వం కేటాయించిన ధాన్యంలో 9,639.962 మెట్రిక్ టన్నులు లెక్కల్లో లేకుండా పోయినట్లు తేల్చారు. మాయమైన ధాన్యం విలువ సుమారు రూ.40.96 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు.ఈ వ్యవహారంపై రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఫిర్యాదు మేరకు ఖానాపూర్ పోలీసులు గతంలోనే రేఖా నాయక్‌పై కేసు నమోదు చేశారు. బీఎన్ఎస్ సెక్షన్లు 316(2), 316(5), 318(4)తో పాటు నిత్యావసర సరుకుల చట్టం కింద క్రైమ్ నంబర్ 165/2026తో కేసు నమోదైంది. ప్రభుత్వానికి అప్పగించాల్సిన ధాన్యాన్ని లెక్కల్లో చూపకుండా పక్కదారి పట్టించారన్న ఆరోపణలపై దర్యాప్తు చేపట్టారు.

తెలంగాణలో ప్రభుత్వ దవాఖానల దుస్థితిపై జాతీయ మానవ హక్కుల కమిషన్ సీరియస్



హైదరాబాద్ : తెలంగాణలోని ప్రభుత్వ దవాఖానలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పీహెచ్‌సీ) నెలకొన్న దుస్థితి, మౌలిక సదుపాయాల లేమిపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) తీవ్రంగా స్పందించింది. ఈ వ్యవహారంపై నాలుగు వారాల్లోగా సమగ్ర 'యాక్షన్ టేకెన్ రిపోర్ట్' (ఏటీఆర్) సమర్పించాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని గురువారం (నవంబరు 19) ఆదేశించింది.

రాష్ట్ర ప్రభుత్వ హాస్పిటల్స్‌లో తీవ్ర మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని ఆరోపిస్తూ నల్లగొండకు చెందిన హైకోర్టు న్యాయవాది వినోద్ హిందుస్థానీ ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు చేశారు. ఆదిలాబాద్ రిమ్స్‌లోని స్పెషల్ న్యూబార్న్ కేర్ యూనిట్ (ఎస్ఎన్‌సీయూ)లో జరిగిన అగ్నిప్రమాదంలో ఇచ్చోడకు చెందిన సభా ఖాన్, ఇంద్రవెల్లికి చెందిన షేకు బాయి, ఉట్నూర్‌కు చెందిన సభా సమ్రీన్‌ల ముగ్గురు నవజాత శిశువులు మృతి చెందడాన్ని ఫిర్యాదులో ప్రధానంగా ప్రస్తావించారు.వరంగల్ ఎంజీఎం దవాఖానలో పైకప్పులు కూలిపోవడం, రోగులపై ఎలుకలు, వీధి జంతువుల దాడులు, పడకలు, సిబ్బంది కొరతతో నేలపైనే చికిత్స అందించడం వంటి అంశాలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (జీవించే హక్కు) ఉల్లంఘన, నేరపూరిత నిర్లక్ష్యం కిందకే వస్తాయని పిటిషనర్ పేర్కొన్నారు. దీనిపై స్వతంత్ర భద్రతా ఆడిట్ నిర్వహించి, పారిశుద్ధ్యం, మౌలిక వసతులను మెరుగుపరచాలని, తగినంత సిబ్బందిని నియమించాలని, మరణించిన శిశువుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని కోరారు. ఈ ఫిర్యాదును పరిశీలించిన కమిషన్, తగిన చర్యలు తీసుకుని ఆంగ్లంలో అనువదించిన నివేదికను హెచ్‌ఆర్‌సీనెట్ పోర్టల్ ద్వారా నాలుగు వారాల్లోగా అందజేయాలని సీఎస్‌కు నోటీసులు జారీ చేసింది.

రేవంత్ రెడ్డి మానసిక స్థితి సరిగా ఉందో లేదో అర్థం కావడం లేదు

వేముల ప్రశాంత్ రెడ్డి



రేవంత్ రెడ్డి మానసిక స్థితి సరిగా ఉందో లేదో అర్థం కావడం లేదు లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మొన్న సిరిసిల్ల పోయి అక్కడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తాను అన్నాడు. నిన్న సిద్దిపేట పోయి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తాను అంటున్నాడు నీ కేబినెట్‌లోనే 3 మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ముందు అవి నింపు అని ఎద్దేవా చేశారు.ముందు అవి ఇవ్వడానికే నీకు లాగు తడుస్తుంది. ఎవరికి ఇస్తే ఏ ఎమ్మెల్యే వెళ్లిపోతాడో అని భయపడుతున్నావు నీ కేబినెట్‌లో ఉన్న మంత్రి పదవులే నీకు నింపడం చేత కావడం లేదన్నారు.రెండేళ్ల తర్వాత నువ్వు గెలుస్తావో గెలవవో తెలియని ఎన్నికల్లో మంత్రి పదవి ఇస్తానని తుపాకి రాముడి మాటలు చెప్తున్నావు. ప్రజలే నీకు బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

తెలంగాణ బాలోత్సవాలకు రూ.25 లక్షలు మంజూరు

ర్యాంకులే విద్యార్థుల ప్రతిభకు కొలమానం కాదు.. చదువుతో పాటు కళలు, క్రీడలను ప్రోత్సహించాలి: మంత్రి జూపల్లి





హైదరాబాద్, నవంబర్ 20 (ప్రజాయుద్ధ నౌక): పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, కళలు, క్రీడలు, సృజనాత్మక రంగాల్లో వారిని ప్రోత్సహించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. విద్యార్థుల ప్రతిభను కేవలం ర్యాంకులు, మార్కులతో మాత్రమే అంచనా వేయడం సరికాదని, చదువుతో పాటు వారి అభిరుచులు, ఆసక్తులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తెలంగాణ బాలోత్సవాల నిర్వహణకు రూ.25 లక్షలు మంజూరు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు.హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ బాలోత్సవం -- 6వ పిల్లల జాతర కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కళారూపాల్లో పిల్లలు కనబరిచిన ప్రతిభను మంత్రి ప్రశంసించి అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విద్యతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోగలరని, అయితే పుస్తకాల చదువుకే పరిమితం కాకుండా క్రీడలు, కళలు, ఇతర సృజనాత్మక రంగాలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు.

పిల్లల్లోని ప్రత్యేక నైపుణ్యాలను గుర్తించి తగిన అవకాశాలు కల్పిస్తే వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని పేర్కొన్నారు .సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు అవగాహన కల్పించాలని, సమాజం పట్ల బాధ్యతాయుతమైన దృక్పథాన్ని పెంపొందించేలా విద్యాబోధన ఉండాలని అన్నారు.

చిన్నారుల సమగ్ర వికాసానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత సుద్దాల అశోక్ తేజ, బాలోత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కె.వి. రమణాచారి, అధ్యక్షుడు సి.హెచ్. వేణుగోపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు, సలహాదారులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ నుంచి తిరుపతి వెళ్ళే భక్తులకు సూపర్ న్యూస్



విశాఖపట్నం నుంచి తిరుపతికి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ నడిపేందుకు రైల్వే శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ప్రతిపాదిత షెడ్యూల్ ప్రకారం ఈ రైలు 8 గంటల 45 నిమిషాల్లో గమ్యస్థానానికి చేరుకోనుంది. ఉదయం 5:35కు విశాఖలో బయలుదేరి మధ్యాహ్నం 2:10కు తిరుపతి చేరుతుంది. సామర్లకోట, రాజమండ్రి, విజయవాడ, ఒంగోలు, నెల్లూరులో స్టాపులు ప్రతిపాదించారు. తుది షెడ్యూల్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. దీఎ: ణాఫ్ఝు ౣ । 19 చీశీఙ 2026 1:15 ౣవీ ణాష్టుతీవ: విశాఖ నుంచి తిరుపతి వెళ్ళే భక్తులకు సూపర్ న్యూస్ విశాఖ నుంచి తిరుపతి వెళ్ళాలి అంటే ప్రస్తుతం ఉన్న రైళ్ళు తిరుమల ఎక్స్ ప్రెస్ అలాగే విశాఖ- తిరుపతి ఎక్స్ ప్రెస్ వంటివి ఉన్నాయి. అలాగే ప్రతిరోజూ వారంలో ప్రత్యేక రోజుల్లో నడిచే మరిన్ని ముఖ్యమైన రైళ్ల అందుబాటులో ఉన్నాయి. వీటి ప్రయాణ సమయం చూస్తే సాధారణంగా 15 గంటల దాకా ఉంటుంది. ఇక తిరుమల ఎక్స్ ప్రెస్ ఎపుడూ ఫుల్ రష్ గా సాగుతుంది. విశాఖ-తిరుపతి ఎక్స్ ప్రెస్ ఎక్కితే సమయం మరింతగా పడుతుంది. దాంతో విశాఖ నుంచి వందే భారత్ ఎక్స్ ప్రెస్ ని వేయాలని భక్త జనులు ఎంతో కాలంగా కోరుతున్నారు. ఇన్నాళ్ళకు వెంకన్న ఈ మొక్కులు విని వరం ప్రసాదించాడు అంటున్నారు. తొందరలోనే విశాఖ నుంచి తిరుపతికి వందే భారత్ రైలు పట్టాలెక్కబోతోంది అని అంటున్నారు.విశాఖ మరో గిఫ్ట్... కైలాసగిరికి కొత్త రోప్‌వే తొమ్మిది గంటలలోపే : విశాఖ నుంచి తిరుపతికి వెళ్ళాలంటే రోజులో ముప్పావు వంతు సమయం వెచ్చించాల్సిన అవసరం లేకుండా వందే భారత్ ని ప్రవేశపెట్టబోతున్నారు. ఈ మేరకు రైల్వే శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలా విశాఖపట్నం టూ తిరుపతి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ పట్టాలెక్కబోతోంది. అలా విశాఖ నుంచి కేవలం 8.45 గంటల జర్నీతో దేవదేవుడి సన్నిధి కోసం ఈ వందే భారత్ రైలు పగటిపూట నడిచేలా ప్రాథమిక షెడ్యూల్ సిద్ధమైంది అని చెబుతున్నారు. దీని మీద అయితే ఇంకా అధికారిక ప్రకటనతో పాటు తుది షెడ్యూల్ రావాల్సి ఉంది. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం విశాఖపట్నంలో ఉదయం 5:35 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 2:10 గంటలకు తిరుపతి చేరుతుంది. అలాగే తిరుపతి నుంచి మధ్యాహ్నం 2:55 గంటలకు బయల్దేరి రాత్రి 11:30 గంటలకు విశాఖ చేరుతుంది. విశాఖ తిరుపతి వందేభారత్ కోసం ప్రతిపాదిత స్టాపులుగా అయిదు స్టేషన్లని నిర్ణయించారని అంటున్నారు.

వారసులకు అందలం..

జడ్పీ పీఠాలపై పరిటాల శ్రీరామ్, సిరిసహస్ర, డాటర్ ఆఫ్ చింతమనేని



రాష్ట్రంలో జిల్లా పరిషత్ ఎన్నికల ప్రక్రియ పూర్తయింది. ఈ నెల 5న జడ్పీటీసీ పోలింగ్ జరిగింది. 7న ఫలితాలు వచ్చాయి. శుక్రవారం జడ్పీ చైర్మన్, వైఎస్ చైర్మన్ పదవులకు ఎన్నిక జరిగింది. దీంతో పరిషత్ ఎన్నికల కోలాహలం ముగిసినట్లైంది. ఎన్నికైన జడ్పీటీసీల పదవీ కాలం ఈ రోజుతో మొదలుకానుంది. రాష్ట్రంలో మొత్తం 28 జిల్లాలు ఉండగా, కూటమి పార్టీలు 27 జిల్లాలను కైవసం చేసుకున్నాయి. ఇందులో టీడీపీ 22 జిల్లాల్లో చైర్మన్ పదవులను తీసుకోగా, జనసేనకు 4 జిల్లా, బీజేపీకి ఒకటి చొప్పున కేటాయించారు. ఇక గురువారం అర్ధరాత్రి వరకు జరిగిన చర్చల్లో టీడీపీ తరఫున 22 మంది జాబితాను ప్రకటించారు. సామాజిక, రాజకీయ సమీకరణాలను చూసుకుని విడుదల చేసిన ఈ జాబితాలో పలువురు వారసులు, మాజీ ఎమ్మెల్యేలు పేర్లు ఉన్నాయి. కాకినాడ జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని ఆశించిన మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మికి నిరాశ ఎదురైంది. జడ్పీ పీఠం ఆశించి ఆమె కాకినాడ రూరల్ నుంచి నామినేషన్ వేశారు. అయితే అనూహ్యంగా ఈ స్థానాన్ని జనసేన తీసుకోవడంతో మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి జడ్పీటీసీగా మిగిలిపోయారు. కడప రాజకీయాల్లో సంచలనం : జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది రాజీనామా? వారసులకు అందలం టీడీపీ తరఫున 22 జిల్లాలకు చైర్మన్లను ఎంపిక చేయగా, ఇందులో నాలుగో వంతు జిల్లాలకు వారసులే సారథులుగా బాధ్యతలు స్వీకరిస్తున్నారు. తీవ్ర ఉత్కంఠ రేపిన జిల్లాల్లో ఒకటైన విజయనగరం జిల్లాకు మజ్జి సిరిసహస్రను ఎంపిక చేశారు. ఈమె జడ్పీ మాజీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కుమార్తె. అయితే సిరి సహస్ర కులానికి సంబంధించిన వివాదం కోర్టులో పెండింగులో ఉండటంతో ఆమెకు అవకాశం ఇస్తారా? లేదా? అనే చర్చ ఎక్కువగా జరిగింది. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ముందుగా ఇచ్చిన మాట ప్రకారం, న్యాయ సలహా తీసుకుని సిరిసహస్రను చైర్మనుగా ఎంపిక చేశారు. దీంతో రాష్ట్రంలో అతిచిన్న వయసులో జడ్పీ చైర్ పర్సను అవుతున్న రికార్డును సిరిసహస్ర నమోదు చేశారు. ాశ్రీంశీ =ఝుస - పులివెందులలో పంచాయతీ సెగ : పెట్రోల్ బాంబులు, రాళ్ల దాడులతో దద్దరిల్లిన గ్రామాలు!

ఇక ఈ లిస్టులో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కుమారుడు పరిటాల శ్రీరామ్ పేరు ప్రముఖంగా ఉంది. శ్రీసత్యసాయి జిల్లా తొలి చైర్మనుగా శ్రీరామ్ ప్రమాణస్వీకారం చేశారు. రాజకీయ కుటుంబానికి చెందిన శ్రీరామ్ ఎమ్మెల్యే కావాలని కలలు కన్నారు. 2019లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చవిచూడగా, 2024లో పొత్తుల్లో భాగంగా ధర్మవరం సీటును త్యాగం చేశారు. అదే సమయంలో శ్రీరామ్ తల్లి సునీతకు సామాజిక సమీకరణాల్లో భాగంగా మంత్రిగా అవకాశం దక్కలేదు. దీంతో శ్రీరామ్ కు జడ్పీ చైర్మన్ పదవిని కేటాయించారని అంటున్నారు. అదేవిధంగా ఏలూరు జడ్పీ చైర్ పర్సన్ గా చింతమనేని సాయి నవ్యశ్రీ ఎంపికయ్యారు. ఈమె దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కుమార్తె. గత ఎన్నికల్లో నవ్యశ్రీకి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని పార్టీ భావించింది. అయితే కార్యకర్తల ఒత్తిడితో చివరి నిమిషంలో ప్రభాకర్ కు వదలేసింది. మరోవైపు ఆయనను మంత్రిగా చేయాలని కేడర్ నుంచి డిమాండ్ రాగా, సామాజిక సమీకరణాలతో చాన్స్ ఇవ్వలేకపోయారు. ఫలితంగా ప్రభాకర్ కుమార్తె నవ్యశ్రీకి జడ్పీ పీఠం అప్పగించారని అంటున్నారు.



అదరగొట్టిన ఆంథ్రోపిక్..

2 ట్రిలియన్ డాలర్లకు చేరిన కంపెనీ విలువ..

ప్రముఖ ఏఐ సంస్థ ఆంథ్రోపిక్ అమెరికా స్టాక్ మార్కెట్లో అడుగుపెట్టిన తొలిరోజే అదరగొట్టింది. నాస్‌డాక్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్టింగ్ అయిన వెంటనే కంపెనీ షేర్లు భారీగా పుంజుకున్నాయి. ప్రారంభ ట్రేడింగ్‌లో ఏకంగా 34 శాతానికి పైగా లాభపడ్డాయి. దీంతో కంపెనీ మార్కెట్ విలువ కొద్దిసేపటికే 2 ట్రిలియన్ డాలర్లకు చేరింది. ఏఐ రంగంలో పెట్టుబడిదారులకు ఉన్న ఆసక్తికి ఈ పరిణామం అద్దం పడుతోంది
ఆంథ్రోపిక్ తన ఐపీఓ (ఖ్రూా)లో ఒక్కో షేరు ధరను 83 డాలర్లుగా నిర్ణయించింది. అయితే నాస్‌డాక్‌లో ట్రేడింగ్ ప్రారంభమైనప్పుడు ఒక్కో షేరు 111.50 డాలర్ల వద్ద నమోదైంది. అంటే ఐపీఓ ధరతో పోలిస్తే 34 శాతానికి పైగా పెరిగింది. అంతకుముందు కంపెనీ ఒక్కో షేరును 70 నుంచి 78 డాలర్ల మధ్య విక్రయించాలని భావించినప్పటికీ, భారీ డిమాండ్ కారణంగా చివరకు 83 డాలర్లుగా నిర్ణయించింది. ఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా ఆంథ్రోపిక్ సుమారు 98 కోట్ల షేర్లను విక్రయించింది. ఒక్కో షేరును 83 డాలర్ల చొప్పున విక్రయించడం ద్వారా సుమారు 81 బిలియన్ డాలర్ల నిధులను సమీకరించింది
ఈ భారీ ఐపీఓతో గతంలో స్పేస్‌ఎక్స్ నెలకొల్పిన రికార్డును ఆంథ్రోపిక్ అధిగమించింది. ఆంథ్రోపిక్ సంస్థను 2021లో ఓపెన్‌ఏఐ నుంచి బయటకు వచ్చిన కొందరు పరిశోధకులు స్థాపించారు. డారియో అమోడెయ్, డేనియెలా అమోడెయ్ ఈ సంస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సంస్థ అభివృద్ధి చేసిన క్లాడ్ (జశ్రీఖబఎవ) ఏఐ అసిస్టెంట్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, పరిశోధన, వ్యాపార కార్యకలాపాల్లో క్లాడ్ వినియోగం పెరుగుతోంది.

ప్రపంచంలోనే 5వ అతిపెద్ద లిస్టెడ్ స్టాక్ ఎక్ఛేంజ్‌గా రికార్డు



ముంబై, నవంబర్ 20: భారతదేశపు అతిపెద్ద స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆపరేటర్ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (చీూజు) అంతర్జాతీయ స్థాయిలో సరికొత్త చరిత్ర సృష్టించింది. మార్కెట్ క్యాపిటలైజేషన్ (విలువ) పరంగా అమెరికాకు చెందిన దిగ్గజ టెక్ ఎక్స్ఛేంజ్ నాస్‌డాక్ హాంకాంగ్ ఎక్స్ఛేంజీలను వెనక్కి నెట్టి ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద లిస్టెడ్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆపరేటర్‌గా అవతరించింది. నవంబర్ 20, 2026 నాటి గణాంకాల ప్రకారం ఎన్ఎస్ఈ సాధించిన ఈ అరుదైన ఘనత విశేషాలు:
59.3 బిలియన్ డాలర్ల విలువ: ప్రస్తుతం ఎన్ఎస్ఈ మార్కెట్ క్యాపిటలైజేషన్ సుమారు 59.3 బిలియన్ డాలర్లకు (రూ. 5.5 లక్షల కోట్లు) చేరుకుంది. ఇది నాస్‌డాక్ (వి57.7 బిలియన్లు), హాంకాంగ్ ఎక్స్ఛేంజీల (వి57.7 బిలియన్లు) కంటే సుమారు 1.6 బిలియన్ డాలర్లు ఎక్కువ.
ఐపీఓ తర్వాత 25శాతం లాభం: సెప్టెంబర్‌లో ఎన్ఎస్ఈ ఐపీఓ ఇష్యూ ధర రూ. 1,785 కాగా, శుక్రవారం (నవంబర్ 20) మధ్యాహ్నం ట్రేడింగ్‌లో దీని షేరు ధర 1.5% పెరిగి రూ. 2,222 వద్ద ట్రేడవుతోంది. అంటే లిస్టింగ్ అయిన రెండు నెలల లోపే ఇష్యూ ధర కంటే దాదాపు 24.5% (సుమారు రూ. 1.1 లక్షల కోట్ల సంపద వృద్ధి) లాభపడింది.
2024లో వచ్చిన హ్యుందాయ్ మోటార్ ఇండియా (రూ. 27,870 కోట్లు) తర్వాత, భారతదేశంలో వచ్చిన రెండవ అతిపెద్ద ఐపీఓగా ఎన్ఎస్ఈ నిలిచింది.
ప్రపంచంలోనే అతిపెద్ద లిస్టెడ్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆపరేటర్లు (టాప్-7): (నవంబర్ 20, 2026 నాటి మార్కెట్ క్యాప్ ప్రకారం)
1. సీఎంఈ గ్రూప్ వి109.6 బిలియన్లు2. ఇంటర్‌కాంటినెంటల్ ఎక్స్ఛేంజ్ వి95.5 బిలియన్లు
3. డాయిష్ బోర్స్ (ఐవబ్ంఎష్ట్రవ దీశీవతీంవ - జర్మనీ) వి63.7 బిలియన్లు
4. లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ గ్రూప్ వి60.1 బిలియన్లు
5. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా వి59.3 బిలియన్లు

లివర్‌ను క్లీన్ చేస్తాయని చెప్పే చిట్కాలు, ఉత్పత్తులను నమ్మవచ్చా..



రక్తంలోని హానికర పదార్థాలను తొలగించడం నుంచి ఆహారం జీర్ణం కావడానికి సహాయపడడం వరకు కాలేయం శరీరంలో ఎన్నో కీలకమైన విధులను నిర్వహిస్తుంది. అందుకే కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం ఏదో ఒక ప్రత్యేక ఆహారాన్ని తీసుకోవడం లేదా ప్రత్యేక ఆహార నియమాలను పాటించడం మాత్రమే సరిపోదు. రోజువారీ ఆహారపు అలవాట్లు, ఆరోగ్యకరమైన జీవనశైలి దీర్ఘకాలంలో కాలేయ ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. కొన్ని ఆహార పదార్థాలు కాలేయాన్ని శుభ్రం చేస్తాయని, దెబ్బతిన్న కాలేయాన్ని తిరిగి బాగు చేస్తాయని ప్రచారం జరుగుతున్నా, ఇలాంటి వాదనలన్నీ నిజం కావని నిపుణులు చెబుతున్నారు.
డీటాక్స్ ఉత్పత్తులను నమ్మవచ్చా..?
కాలేయాన్ని శుభ్రం చేస్తాయంటూ ప్రచారం చేసే డీటాక్స్ టీలు, క్లెన్సింగ్ పానీయాలను నమ్మవద్దని వారు చెబుతున్నారు. కాలేయానికి ప్రత్యేకంగా డీటాక్స్ అవసరం లేదని, శరీరంలోని హానికర పదార్థాలను తొలగించే పని కాలేయమే చేస్తుందని వివరించారు. మరోవైపు బ్లాక్ కాఫీ కాలేయ ఆరోగ్యానికి చాలా మంచిదని దీనిని క్రమం తప్పకుండా కాఫీ తాగడం వల్ల కాలేయంలో మచ్చలు, గట్టిపడడం తగ్గడంతోపాటు కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. బరువులతో వ్యాయామం చేయడం కూడా కాలేయ ఆరోగ్యానికి మంచిదని సూచించారు. ఇలాంటి బలవర్ధక వ్యాయామాలు ఇన్సులిన్ పట్ల శరీర స్పందనను మెరుగుపరచి కాలేయంలో కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గించడంలో సహాయపడతాయని పేర్కొన్నారు.
ప్రోటీన్లు మనకు రోజూ ఎంత అవసరం..?
శరీర బరువులో ప్రతి కిలోకు రోజుకు సుమారు 1.2 నుంచి 1.6 గ్రాముల ప్రొటీన్లు తీసుకోవాలని సూచించారు. రోజుకు 30 గ్రాముల పీచు పదార్థాలు తీసుకోవడం కూడా అవసరమని తెలిపారు. ఇవి రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో, కడుపు నిండిన భావన కలిగించడంలో, పేగుల్లోని మంచి సూక్ష్మజీవుల ఆరోగ్యాన్ని కాపాడడంలో తోడ్పడతాయి. బరువు తగ్గించడంలో, ఫ్యాటీ లివర్ సమస్యను మెరుగుపరచడంలో సహాయపడే జీఎల్‌పీ-1 మందులను వైద్యుల పర్యవేక్షణలోనే వాడాలని స్పష్టం చేశారు. ఫ్యాటీ లివర్‌కు అశ్వగంధ మందులు నిరూపితమైన చికిత్స కాదని, అరుదైన సందర్భాల్లో కాలేయానికి హాని కలిగించినట్లు నివేదికలు ఉన్నాయని హెచ్చరించారు.
ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించాలి..
పేగుల ఆరోగ్యాన్ని దెబ్బతీసే కొన్ని సాధారణ అలవాట్ల గురించి కూడా నిపుణులు వివరించారు. మరుగుదొడ్డిలో ఎక్కువసేపు ఫోన్ చూస్తూ కూర్చోవడం వల్ల అక్కడ గడిపే సమయం పెరిగి మూలవ్యాధి సమస్య వచ్చే ప్రమాదం ఉంటుంది. మల విసర్జన సమయంలో మరీ గట్టిగా ఒత్తిడి పెట్టడం కూడా ఈ సమస్యను తీవ్రతరం చేస్తుంది. పీచు పదార్థాలు పుష్కలంగా ఉండే బీన్స్, ఇతర పప్పుధాన్యాలను ఆహారం నుంచి పూర్తిగా తొలగించకూడదు. ఇవి మంచి పేగు బ్యాక్టీరియా పెరుగుదలకు, మల విసర్జన సక్రమంగా జరగడానికి సహాయపడతాయి. పెద్దపేగు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలోనూ తోడ్పడతాయి. ప్రతిరోజూ మల విసర్జన అవుతోందని మాత్రమే జీర్ణక్రియ ఆరోగ్యంగా ఉందని భావించకూడదు. గట్టిగా ఉండే మలం, విసర్జనలో ఇబ్బంది, కడుపు పూర్తిగా ఖాళీ కాలేదనే భావన మలబద్ధకానికి సంకేతాలు అవుతాయి. ఇబుప్రోఫెన్, నాప్రోక్సెన్ వంటి నొప్పి నివారణ మందులను వాడడం వల్ల కడుపులో పుండ్లు, రక్తస్రావం వచ్చే ప్రమాదం కూడా ఉంటుందని నిపుణులు హెచ్చరించారు.

చలికాలంలో రోజూ తగినంత నీళ్లను తాగాల్సిందే..

నీరు తగ్గితే ఈ సమస్యలు వస్తాయి..



శరీరంలో నీటి కొరత ఏర్పడకుండా చూడడమే కాదు, ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడడలోనూ నీరు కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా శ్వాసనాళాల లోపలి పొరపై ఉండే శ్లేష్మం తగినంత తేమతో ఉండేలా సహాయపడుతుంది. ఈ శ్లేష్మం గాలితోపాటు లోపలికి వచ్చే ధూళి, అలర్జీ కారకాలు, ఇతర హానికర కణాలను అడ్డుకుంటుంది. చలికాలంలో దాహం తక్కువగా అనిపించడంతో చాలామంది నీరు తాగడం తగ్గిస్తారు. అయితే ఈ సమయంలో శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, వాతావరణ మార్పులు, వాయు కాలుష్యం వల్ల ఊపిరితిత్తులపై ఒత్తిడి పెరుగుతుంది. అందువల్ల తగినంత నీరు తీసుకోవడం మరింత అవసరం.
శ్లేష్మంతో ఉపయోగమేమిటి..?
శ్వాసనాళాల్లో ఉండే శ్లేష్మం కేవలం దగ్గు, జలుబు సమయంలో ఏర్పడే పదార్థం మాత్రమే కాదు. ఇది శరీరానికి సహజ రక్షణ కవచంలా పనిచేస్తుంది. గాలితో లోపలికి వచ్చే ధూళి, సూక్ష్మజీవులు, కాలుష్య కణాలను పట్టుకుని ఉంచుతుంది. శ్వాసనాళాల్లో ఉండే వెంట్రుకల్లాంటి సన్నని నిర్మాణాలు ఈ శ్లేష్మాన్ని క్రమంగా గొంతు వైపు కదిలిస్తాయి. అక్కడి నుంచి అది మింగడం లేదా దగ్గడం ద్వారా బయటకు వెళ్తుంది. ఈ ప్రక్రియ సక్రమంగా జరగాలంటే శ్లేష్మం తగినంత పలుచగా, తేమతో ఉండాలి. శరీరంలో నీటి కొరత ఏర్పడితే అది చిక్కగా మారి బయటకు వెళ్లడం కష్టమవుతుంది. దీంతో శ్వాసకోశ సమస్యలు ఉన్నవారికి మరింత అసౌకర్యం కలుగుతుంది.
దాహం వేయకపోయినా నీళ్లను తాగాల్సిందే..
చలికాలంలో దాహం వేయకపోయినా క్రమం తప్పకుండా నీరు తాగాలి. శ్వాస, మూత్ర విసర్జన, చెమట ద్వారా శరీరం నిరంతరం నీటిని కోల్పోతుంది. జ్వరం, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, కొన్ని మందుల వల్ల నీటి అవసరం పెరుగుతుంది. నీటితోపాటు సూప్‌లు, పులుసులు, పుచ్చకాయ, నారింజ, దోసకాయ, టమాటా వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహారాలు కూడా ఉపయోగపడతాయి. అయితే ఎక్కువ నీరు తాగడం వల్ల కాలుష్య ప్రభావం తొలగిపోదు. ఊపిరితిత్తుల్లోకి చేరిన కాలుష్య కణాలను నీరు బయటకు పంపలేదు. అందువల్ల గాలి నాణ్యత సూచనలు పాటించడం, కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు బయట వ్యాయామం తగ్గించడం, పొగకు దూరంగా ఉండడం, ఇంటి గాలి నాణ్యతను మెరుగుపరచడం అవసరం.
రోజుకు ఎంత నీరు తాగాలి..
ఊపిరితిత్తుల ఆరోగ్యానికి రోజుకు ఎంత నీరు తాగాలనే ప్రత్యేక పరిమాణం లేదు. వయసు, శరీర బరువు, శారీరక శ్రమ, వాతావరణం, ఆరోగ్య పరిస్థితులను బట్టి నీటి అవసరం మారుతుంది. దాహం వేసే వరకు వేచి ఉండకుండా రోజంతా కొద్దికొద్దిగా నీరు తాగాలి. గుండె లేదా మూత్రపిండాల సమస్యలతో నీటిని పరిమితంగా తీసుకోవాల్సినవారు వైద్యుల సూచన పాటించాలి. నిరంతర దగ్గు, ఆయాసం, అధిక కఫం, పిల్లికూతలు వంటి లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలి. ఉబ్బసం, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు ఉన్నవారు సూచించిన మందులను కొనసాగించాలి. తగినంత నీరు తాగడంతోపాటు వ్యాయామం, టీకాలు, కాలుష్య నివారణ, పొగకు దూరంగా ఉండడం కూడా ఊపిరితిత్తుల ఆరోగ్యానికి అవసరమని నిపుణులు చెబుతున్నారు.

న్యుమోనియా అంటే ఏమిటి.. లక్షణాలు ఎలా ఉంటాయి.. తగ్గేందుకు ఏం చేయాలి..?



న్యుమోనియా అంటే కేవలం దగ్గు, జ్వరం మాత్రమే కాదు. ఇది ఊపిరితిత్తులకు సోకే ఇన్ఫెక్షన్. దీని వల్ల ఊపిరితిత్తులు సాధారణంగా పనిచేయవు. సరైన సమయంలో చికిత్స అందకపోతే ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా లక్షణాలు మొదలైన తొలి 24 గంటల్లోనే వ్యాధిని గుర్తించడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఈ ఇన్ఫెక్షన్ కారణంగా ఊపిరితిత్తుల్లో చీము, ద్రవం పేరుకుపోయి రక్తంలోకి తగినంత ఆక్సిజన్ చేరకుండా అడ్డుకుంటాయి. అందువల్ల న్యుమోనియా అనుమానం వచ్చినప్పుడు ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి.
న్యుమోనియా లక్షణాలు ఎలా ఉంటాయి..?
న్యుమోనియా వచ్చినప్పుడు వేగంగా శ్వాస తీసుకోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతినొప్పి, తీవ్రమైన అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొందరిలో గందరగోళం, మగత, పెదవులు లేదా గోళ్లు నీలం రంగులోకి మారడం కూడా ప్రమాద సంకేతాలు. ముఖ్యంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటే వెంటనే వైద్య సహాయం పొందాలి. ప్రతి ఒక్కరిలో లక్షణాలు ఒకేలా ఉండవు. వృద్ధులకు న్యుమోనియా వచ్చినప్పటికీ కొన్నిసార్లు జ్వరం కనిపించదు. పిల్లల్లో పాలు లేదా ఆహారం సరిగ్గా తీసుకోకపోవడం, అసాధారణంగా చిరాకు పడడం, చురుకుదనం తగ్గడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. వృద్ధుల్లో అకస్మాత్తుగా గందరగోళం, బలహీనత లేదా రోజువారీ పనులు చేసుకునే సామర్థ్యం తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.



సౌత్ ఇండస్ట్రీపై రాజమండ్రి బ్యూటీ సంచలన వ్యాఖ్యలు!

సౌత్ ఇండస్ట్రీపై రాజమండ్రి బ్యూటీ సంచలన వ్యాఖ్యలు! సౌత్ వర్సెస్ నార్త్ అనే అంశం నిత్యం చర్చకొస్తూనే ఉంటుంది. సౌత్ సినిమాల సక్సెస్ ను బాలీవుడ్ అంత తొందరగా అంగీకరించదు. అన్ని పరిశ్రమల కంటే తామే గొప్ప అన్న ధోరణి హైలైట్ అవుతుంటుంది. అయితే ఇదంతా ఒకప్పటి మాట. ప్రస్తుతం పాన్ ఇండియాలో సౌత్ ఇండస్ట్రీ ఏ రేంజ్ లో దూసుకుపోతుందో తెలిసిందే. దేశంలోనే సౌత్ పరిశ్రమలు నెంబర్ వన్ లో కొనసాగుతున్నాయి. తాజాగా రాజమండ్రి బ్యూటీ.. సీనియర్ నటి సమీరా రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. ూశ్రీంశీ =ముఎ - రణ్‌బీర్‌కి ఇలా, యష్‌కి అలా...రామాయణం మూవీ వెనుక ఇంట్రెస్టింగ్ సీక్రెట్స్..! హిందీ సినిమాలతోనే కెరీర్ మొదలుపెట్టి అక్కడే ఎక్కువ సినిమాలు చేసినా? తనకు అసలైన గౌరవం, పారితోషికం, స్టార్‌డమ్ ఇచ్చింది మాత్రం దక్షిణాది చిత్ర సీమేనని సమీరా కుండబద్దలు కొట్టారు. తాను ఎప్పటికీ సౌత్ ఇండియన్ నటిగానే గర్వంగా చెప్పుకుంటానని స్పష్టం చేశారు. దక్షిణాది సినిమాల్లో పని సంస్కృతి.. సౌందర్య ప్రమాణాలపై కొందరు హీరోయిన్లు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో సమీరా రెడ్డి అనుభవాలను పంచుకున్నారు. చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్, సూర్య, అజిత్, మోహన్‌లాల్ వంటి అగ్ర కథానాయకులతో కలిసి పనిచేసిన రోజులు తన సినీ ప్రయాణంలో అత్యుత్తమ జ్ఞాపకాలుగా మిగిలిపోయాయని సమీరా గుర్తు చేసుకున్నారు. ూశ్రీంశీ =ముఎ - బన్నీ రేసులో బోయపాటి నెంబర్ - 4! ూనజవతీఅంవఎవత్ సినిమాలకు దూరమై పద్దెనిమిదేళ్లు గడుస్తున్నా? దక్షిణాది ప్రేక్షకులు తనపై చూపించే అభిమానం ఏమాత్రం తగ్గలేదన్నారు. హిందీ ప్రేక్షకులు తనను చూస్తే ఒకప్పుడు సమీరా రెడ్డి అని ఒక నటి ఉండేది కదా అని గుర్తుచేసుకుంటారని.. కానీ దక్షిణాది అభిమానులు మాత్రం ఇప్పటికీ ఎంతో ఆప్యాయంగా పలకరిస్తారన్నారు. ఆ ఆదరణే మనసులో సౌత్ సినిమాకు ప్రత్యేక స్థానాన్ని ఇచ్చిందన్నారు. చాలా కాలం తర్వాత సమీరా రెడ్డి మళ్లీ సంజయ్ దత్ నటించిన -ఆఖ్రీ సవాల్- సినిమాతో రీఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇదే ఏడాది ఆ సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చింది.




సూపర్‌స్టార్ పక్కన చిన్నపిల్లలా అందాల రాశీఖన్నా!

కోట్లాది మంది అభిమానులు ఆరాధించే సూపర్‌స్టార్ రజనీకాంత్ పక్కన నిలబడితే ఎవరికైనా బెరుకు, భయం ఉండటం సహజం. కానీ అందాల రాశీఖన్నాకు మాత్రం రజనీకాంత్ మంచి స్నేహితుడిలా మారిపోయారని. సెట్స్‌లో ఆయన పక్కన ఉంటే చిన్నపిల్లలా మారిపోతానని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో రజనీకాంత్ హీరోగా తెరకెక్కుతోన్న యాక్షన్ థ్రిల్లర్ -ధర్మన్- సినిమాలో రాశీ ఖన్నా కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా షూటింగ్ అనుభవాలను రాశీ తాజాగా పంచుకున్నారు. ూశ్రీంశీ =ముఎ - రణ్‌బీర్‌కి ఇలా, యష్‌కి అలా...రామాయణం మూవీ వెనుక ఇంట్రెస్టింగ్ సీక్రెట్స్..! రజనీకాంత్‌తో కలిసి పనిచేయడం అద్భుతమైన అనుభూతినిచ్చిందని అమ్మడు మురిసిపోయింది. -షూటింగ్ సమయంలో రజనీతో ఎంతో చనువు ఏర్పడిందని..సెట్స్‌లో ఆయనతో చాలా విషయాలు మాట్లాడతానని ఒక్కోసారి తన ప్రశ్నలతో ఆయన్ను బాగా విసిగిస్తుంటాను. అంత పెద్ద స్టార్ అయినా? రజనీకాంత్ ఏమాత్రం గర్వం లేకుండా ఎంతో నిరాడంబరంగా ఉంటారు. నేను అడిగే ప్రతి చిన్న ప్రశ్నకు ఎంతో ఓపికగా సమాధానం చెబుతారని- తెలిపింది

సూపర్‌స్టార్ పక్కన చిన్నపిల్లలా అర్ధాల రాశీఖన్నా!

షారుఖ్‌ఖాన్ అరుదైన ఘనత..

ది 100 గ్రేటెస్ట్ మూవీ స్టార్స్ ఆఫ్ ఆల్‌టైమ్ జాబితాలో చోటు



బాలీవుడ్ అగ్ర కథానాయకుడు షారుఖ్‌ఖాన్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు ప్రముఖ అంతర్జాతీయ మాగజైన్ 'వెరైటీ' విడుదల చేసిన 'ది 100 గ్రేటెస్ట్ మూవీ స్టార్స్ ఆఫ్ ఆల్‌టైమ్' జాబితాలో షారుఖ్‌కు చోటు లభించింది. ఈ జాబితాలో ఆయనది 92వ స్థానం కావడం గమనార్హం. అంతేకాదు, ఈ జాబితాలో స్థానం సంపాదించుకున్న ఏకైక భారతీయ నటుడు షారుఖ్ మాత్రమే కావడం విశేషం. ప్రముఖ హాలీవుడ్ నటీనటులు సిల్వెస్టర్ స్టాలిన్ (99), ఎడిల్ ముల్ఫీ (96), జొవాక్విన్ ఫ్యూనిక్స్ (93), ఎమ్మా స్టోన్ (94), ఫిలిప్ సెయ్‌మర్ హాఫ్‌మాన్ (95) స్థానాలతో సరిపెట్టుకోగా, వారందరినీ వెనక్కి నెట్టి, షారుఖ్ 92వ స్థానాన్ని కైవసం చేసుకోవడం విశేషం.

ఈ మాగజైన్ షారుఖ్ గురించి ప్రస్తావిస్తూ 'కెరీర్ తొలినాళ్లలో బాజీగర్, డర్ లాంటి ప్రతినాయక పోకడలున్న పాత్రలతో మెప్పించి, తదనంతరం దిల్‌వాలే దుల్హనియా లే జాయింగే, దేవదాస్ తదితర చిత్రాల ద్వారా రొమాంటిక్ కింగ్‌గా ప్రేక్షకుల హృదయాల్లో చెదరని ముద్ర వేసుకొన్న సూపర్‌స్టార్ షారుఖ్' అంటూ కొనియాడింది. షారుఖ్ సాధించిన ఈ ఘనత ఇండియన్ సినిమాకే గర్వకారణమంటూ పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

చరిత్ర సృష్టించిన టీమిండియా పేసర్లు



వెల్లింగ్టన్ వేదికగా న్యూజిలాండ్‌తో మొదలైన తొలి టెస్టులో టీమిండియా బౌలర్లు తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. అయితే న్యూజిలాండ్ బ్యాటర్లు హెన్రీ నికోల్స్ (175 నాటౌట్), గ్లెన్ ఫిలిప్స్ (118) సెంచరీలతో అదరగొట్టడంతో కివీస్ 368 పరుగుల గౌరవప్రదమైన స్కోరు చేసింది. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా 4 వికెట్లు తీయగా, ఆకాశ్ దీప్ మూడు, అన్షుల్ కాంబోజ్ 2, ప్రసిధ్ క్రిష్ణ ఒక వికెట్ పడగొట్టారు. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏంటంటే.. న్యూజిలాండ్ పది వికెట్లను పేసర్లే పడగొట్టడం విశేషం. బుమ్రా, ఆకాశ్ దీప్‌లు కలిపి ఏడు వికెట్లు పడగొట్టగా, అన్షుల్, ప్రసిధ్‌లు కలిపి మరో మూడు వికెట్లు తీశారు. జట్టులో ఏకైక స్పిన్నర్‌గా ఉన్న వాషింగ్టన్ సుందర్‌కు ఒక్క వికెట్ కూడా దక్కలేదు. ఈ నేపథ్యంలో న్యూజిలాండ్‌తో టెస్టులో టీమిండియా పేసర్లు అన్ని వికెట్లు తీయడం చరిత్రలో ఇది రెండోసారి మాత్రమే. 2014లో తొలిసారి ఇదే వెల్లింగ్టన్ వేదికగా భారత పేసర్లు ఈ ఫీట్‌ను నమోదు చేశారు.

ఆ పేరు కారణంగానే సిరాజ్‌ను సెలెక్ట్ చేయలేదు..!

దుమారం రేపుతున్న రాజకీయ విమర్శలు



హైదరాబాద్ : న్యూజిలాండ్‌తో జరిగే టెస్ట్ తుది జట్టు నుండి స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌ను తొలగించడంపై రాజకీయ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సిరాజ్‌ను జట్టు నుండి తొలగించడం మత వివక్ష అని, కేవలం అతడి పేరు కారణంగానే పక్కనబెట్టారని కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ తీవ్ర ఆరోపణలు చేశారుఅతను గత పర్యటనల్లో బాగా రాణించినప్పటికీ తుది జట్టులో చోటు దక్కించుకోలేకపో యాడని, దీనికి ప్రధాన కారణం అతడి పేరు 'సిరాజ్' కావడమే. కేవలం పేరు కారణంగానే అతడికి తుది జట్టులో అవకాశమివ్వడం లేదని విమర్శించారు. బాగా ఆడుతున్నప్పటికీ అతడిని ఎంపిక చేయకపోతే అది వివక్షే అవుతుందని ఎంపీ మసూద్ మండిపడ్డారు

మసూద్ ఆరోపణలను బీజేపీ 'అసంబద్ధమైనవి'గా కొట్టిపారేసింది, మరియు అన్ని నిర్ణయాలు ఆట పరిస్థితుల ఆధారంగానే తీసుకున్నామని భారత జట్టు యాజమాన్యం పేర్కొంది. బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ తిప్పికొట్టారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే కాంగ్రెస్ ఈ డ్రామా ఆడుతుంది. నిజంగా కాంగ్రెస్ పార్టీకి ఇది సిగ్గుచేటన్నారు. ఇన్నాళ్లు ఎన్నికల్లో ఓటు బ్యాంకు రాజకీయాలు చేసిన కాంగ్రెస్ ఇప్పుడు క్రికెట్ జట్టు ఎంపికలోనూ రాజకీయాలు మొదలుపెట్టిందని విమర్శించారు.

తప్పు పట్టిన క్రికెట్ దిగ్గజాలు..

మరో వైపు సునీల్ గవాస్కర్, రవిశాస్త్రి వంటి భారత క్రికెట్ దిగ్గజాలు కూడా సిరాజ్‌ను జట్టు నుండి తొలగించడాన్ని ప్రశ్నించారు. ఆట పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జట్టు ప్రాధాన్యతల ప్రకారమే తీసుకున్నామని భారత జట్టు యాజమాన్యం పేర్కొంది.